# తీరు మార్చుకోని దేవస్థాన సిబ్బంది

**భద్రాద్రి దేవస్థానంలో చక్ర పొంగలి అంశ కలకలం**

**5 కేజీలు ఆర్డర్ ఇస్తే 32 కేజీలు వచ్చిన వైనం**

**తాజాగా వెలుగులోకి మరో విమర్శనాత్మక అంశం**

**ఎస్పీఎఫ్ సిబ్బందికి అనుమానం రావడంతో వెలుగులోకి విషయం**

**రామ భక్తుల మదిలో మెదులుతున్న ప్రశ్నలపర్వం**

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో మరొక విమర్శనాత్మక అంశం వెలుగులోకి వచ్చింది. శ్రీ స్వామివారి దర్శనార్థం విచ్చేసిన భక్తులు అనేకమంది చక్ర పొంగలి పై ఉన్న మక్కువతో కొనుక్కునేందుకు బారులు తీరుతారు. అటువంటి భక్తులకు నిర్దిష్ట సమయంలోనే దొరికి ఆ తర్వాత ఎప్పుడూ ప్రసాద కౌంటర్లలో అందుబాటులో ఉండదని, అటువంటి చక్కెర పొంగలి ప్రసాదం ఒక కేజీ కొరకు ఆర్డర్ ఇస్తే అదనంగా మరొక్క కేజీ బరువు రావడం

16లో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 21, నవంబర్ 2025 16 పేజీలు



# ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లలో..
# ఆపరేషన్ సమన్వయం



**అధికారులందరూ ఒకే తాటిపై పనిచేయాలి**

**భక్తులకు భద్రత విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలి**

**పారిశుద్ధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించాలి**

**పర్యాటకానికి మరింత ప్రాధాన్యం**

**తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనాలలో ఆధ్యాత్మికత సంతరించాలి**

**భక్తుల దర్శనార్థం గ్యాలరీ టికెట్లు సరిపడా కేటాయించాలి**

**ప్రత్యేక ప్రసాద కౌంటర్‌లను ఏర్పాటు చేయాలి**

**మరింత మెరుగ్గా యేరు పండగ**

**బోటింగ్‌లో భద్రత ప్రమాణాలు పాటించాలి**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**



2వ పేజీలో...

భద్రాచలం ప్రభాతవార్త
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ముక్కోటి ఏకాదశి మహోత్సవాలకు సిద్ధమవుతుంది. ప్రతి సంవత్సరం నిర్వహించే ఉత్సవ ఏర్పాట్లలో ఈ సంవత్సరం ఒక స్పష్టమైన మార్పు కనిపిస్తుంది. సమన్వయాన్ని ఆయుధంగా మార్చిన జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ గురువారం స్థానిక భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ప్రతిశాఖపై ఆయన చేసిన మానిటరింగ్ ఈ సారి ఏకాదశి వేడుకలను మరింత పటిష్టంగా



2వ పేజీలో...

# అరణ్య రోధన

**పువ్వర్తికి చేరుకున్న హిడ్మా రాజే (రాజక్క) మృతదేహాలు**

**కడసారి చూసేందుకు కదిలివచ్చని ఆదివాసి దండు**

**మిన్నింటిన ఆర్తనాధాలు**

**అడుగడుగునా భద్రతా బలగాల ఆంక్షలు**

**ప్రధాన రహదారులపై చెక్ పొస్టులు**

**నిలిచిపోయిన సెల్ సేవలు**

**కుటుంబ సభ్యుల సమక్షంలో అంత్యక్రియలు**

**మూగబోయిన దండకారణ్యం**

**నేటితో ముగిసిన హిడ్మా ఉద్యమ మహావప్రస్థానం..**

చర్ల,నవంబర్ 20, (ప్రభాతవార్త)
మావోయిస్టు ఉద్యమ శిఖరం ఆదివాసిల ముద్దుబిడ్డ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మోస్టు వాటెండ్ నేత మడివి హిడ్మా ( సంతోష్ ) భార్య రాజే ( రాజక్క)తోపాటు మరో ఆరుగురు సభ్యులు మంగళవారం మారేడుమిల్లి అటవి ప్రాంతంలో మంగళవారం జరిగిన ఎన్ కౌంటర్లో మృతిచెందిన విషయం తెలిసిందే. రంపచోడవరం ప్రభుత్వ వైద్యశాలలో మృతదేహాలకు పొస్టుమార్టం నిర్వహించిన అనంతరం రాత్రి 11 గంటలకు

# అందరూ కలిసి దోచుకున్నారు

**ఎంప్టీ బాండ్ పై సంతకాలు కూడా చేయించుకున్నారు**

**నాకు న్యాయం చేయండి**

**నా చావుకు కారణం వాళ్లే**

**సెల్ఫీ వీడియో పెట్టి గోడు వెళ్ళబోసుకున్న చౌదరి శ్రీనివాస్**

కొత్తగూడెం క్రైమ్, నవంబర్ 20 ప్రభాతవార్త:
అందరూ నా వాళ్ళే అని నమ్మాను వ్యాపారంలో భాగస్వాములై ఉంటారని విశ్వసించిన నాకు వెన్నుపోటు పొడిచారు... నా పేరు, పలకబడిన ఉపయోగించుకుని ఇప్పుడు నన్నే నట్టేట అమోంట్ స్థాయికి చేరుకున్నారు. అవమానాలు అపనిందలు తట్టుకోలేక అనారోగ్య సమస్యతో



16వ పేజీలో...

# కట్టుకున్నోడే.. కాలయముడు!

**భార్యను గొంతు కోసి కిరాతకంగా హతమార్చిన భర్త**



16వ పేజీలో...

ఖమ్మం క్రైమ్, ప్రభాత వార్త
కట్టుకున్న వాడే కాలయముడయ్యాడు.. కాపాడాల్సిన వాడే.. కడ తేర్చాడు. భార్యాభర్తల మధ్య

**అడ్డువచ్చిన కుమార్తె పైన కత్తితో దాడి**

**ఖమ్మంలో సంచలం రేపిన ఘటన**

# ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లలో ఆపరేషన్ సమన్వయం

**(మొదటి పేజీ తరువాయి..)**

నిర్వహించబోతున్నారని స్పష్టం అవుతుంది. అధికారుల పనితీరుపై నిఘా ఏర్పాటు చేసి లోటుపాట్లకు చోటు లేకుండా కలెక్టర్ దృష్టి కేంద్రీకరించారు. అధికారుల మధ్య సమన్వయం లోపించిన ఏ శాఖ పనితీరు మెరుగ్గా లేకపోయినా ఏర్పాట్లలో లోటు కనిపించిన సంబంధిత శాఖలపై కఠిన చర్యలు తప్పవని దేవస్థానం, రెవెన్యూ, పోలీసు, పంచాయతీ శాఖలు ఒకే టేబుల్‌పై కూర్చొని తీసుకున్న నిర్ణయాలు ఈ సారి రాష్ట్ర స్థాయి దృష్టిని ఆకర్షించే విధంగా ఉన్నాయని రామభక్తులు కొనియాడుతున్నారు. సబ్‌కలెక్టర్‌లో కార్యాలయంలో కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులకు నిర్దేశించిన పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. మహోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షణ దేవస్థానం, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారుల సమన్వయంతో పనిచేయాలని అన్నారు. తెప్పోత్సవము, ఉత్తర ద్వారా దర్శనం బందోబస్తు ఏర్పాట్లు పోలీస్ శాఖ చేపట్టాలని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా నామమాత్రపు ధరలతో సౌకర్యాలు కల్పించే విధంగా లాడ్జి, హోటల్ యజమానులనులతో సమావేశం నిర్వహించి ధరల నిర్ణయించాలని సబ్ కలెక్టర్‌కు సూచించారు. ఆలయ పరిసరాల్లో సీసీటీవీ లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. భద్రాచలం, దుమ్ముగూడెం లోని దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. భక్తులు మహోత్సవాలు వీక్షణకు ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలని, హంస వాహనం తనిఖీ చేసి ధృవీకరణ నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ ఈ ఈ ని ఆదేశించారు. హంస వాహనంలోకి పరిమిత సంఖ్యలో మాత్రమే అనుమతించాలన్నారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార పదార్థాలు నాణ్యతను తనిఖీ చేసి నివేదిక అందజేయాలని ఆహార తనిఖీ, తూనికలు కొలత శాఖల అధికారులను ఆదేశించారు. భద్రాచలం పట్టణంలో మరియు పర్ణశాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. దుమ్ముగూడెంలో ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతి సెక్టార్‌కు ఏర్పాట్లు పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించనున్నట్లు తెలిపారు. భక్తులకు సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని చెప్పారు. భక్తులకు బస్సులు, రైల్వే సమయాలను, అలాగే జిల్లాలోని ప్రముఖ దర్శనీయ స్థలాలను తెలియజేయు చార్టులు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి లోటుపాట్లు రాకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులు వాహనాలను పార్కింగ్ చేయడానికి ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలకు సైనేజ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. భద్రాచలం కరకట్ట, తెప్పోత్సవం వైకుంఠ ద్వార దర్శనం దగ్గర టాయిలెట్లు ఏర్పాట్లు చేయాలని, ప్రస్తుతం భక్తుల కోసం ఏర్పాటుచేసిన టాయిలెట్లు సరిపడా ఉండేలా చూసుకోవాలని, అవసరమైతే ఐటిసి వారి సహకారంతో టెంపరరీ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఏకాదశి కార్యక్రమాలతో పాటు భక్తులు దర్శనీయ స్థలాలకు వెళ్లే విధంగా అలాగే ఈసారి భద్రాచలం పర్యాటక కేంద్రం అభివృద్ధి పరచుటకు బుజ్జి గొప్పు, బెండలపాడు, రథం గుట్ట, పగిడేరు ప్రాంతాలను దర్శించే విధంగా ఏర్పాటు చేయాలని, గిరిజన సాంప్రదాయ వంటకాలు, వస్తువులు ప్రతిబింబించే విధంగా ఎస్ హెచ్ జి మహిళలు, ఆదివాసి గిరిజన మహిళలతో గోదావరి కరకట్టలపై స్టాల్స్ ఏర్పాటు చేసి సాంప్రదాయకమైన గిరిజన వంటకాలు ప్రదర్శించేలా చూడాలని అన్నారు. ఎక్సైజ్ శాఖ తరపున తెప్పోత్సవం ఉత్తర ద్వార దర్శనం అయిపోయే వరకు భద్రాచలం తో మొదలుకొని ఎటపాక వరకు బార్ షాపులన్నీ బంద్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా సివిల్‌సప్లై, ఫుడ్‌సేఫ్టీ అధికారులు ఆధ్యాత్మికతతో కూడుకున్న పట్టణంలోని ప్రతి భోజన స్టాల్‌ను పరిశీలించి, ఎటువంటి మాంసాహార పదార్థాలు విక్రయాలు జరగకుండా భక్తులకు నాణ్యమైన భోజనం సరసమైన ధరలకు అందేటట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఐటీసీ వారి సహకారంతో గ్రామపంచాయతీ సిబ్బంది సమన్వయం చేసుకొని గోదావరి బ్రిడ్జి పై సీట్ లైట్లు ఏర్పాటు చేయాలని, ఈ సంవత్సరం భక్తులు ఎవరు ప్లాస్టిక్ కవర్లు వినియోగించకుండా చూసి జూట్ బ్యాగులు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది భద్రాచలం పట్టణంలో డస్ట్ బిన్ లు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సంవత్సరం గోదావరిలో బోటింగ్ పాయింట్ లైఫ్ జాకెట్లు అందుబాటులో ఉంచి గజఈతగాళ్లను సిద్ధం చేసి పర్యాటకులు నామమాత్రం రుసుముతో గోదావరిలో విహరించేలా తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. భక్తులకు సరిపడా ప్రసాదం కౌంటర్లు లడ్డు కౌంటర్లు ఏర్పాట్లు చేయాలని, యాత్రికులు చిన్న పిల్లలు తప్పిపోయిన సమాచారం అందించడానికి ప్రధానమైన కూడళ్లలో సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఐటీడీఏ పీవో బి.రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ, దేవస్థానం ఈఓ దామోదర్ రావు, కొత్తగూడెం ఆర్డీవో మధు, డీఎస్పీ పాల్వాంచ సతీష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అరణ్య రోధన

**(మొదటి పేజీ తరువాయి..)**

కుటుంబ సభ్యులకు అప్పగించారు. హిడ్మా మృతదేహం స్వగ్రామం అయిన పువ్వర్తి గురువారం ఉదయానికి చేరుకుంది. హిడ్మా మృతదేహం స్వగ్రానికి వచ్చిందని తెలుసుకున్న బంధుమిత్రులు సమీప గ్రామాల ఆదివాసీలు పెద్ద ఎత్తున పువ్వర్తికి చేరుకొని హిడ్మా రాజే ( భార్య భర్తల) మృతదేహాలను చూసి బోరున విలపించారు. ఉద్యమ బాట పట్టి 30 ఏళ్ల తర్వాత శవమై ఇంటికి తిరిగివచ్చిన కొడుకు మృతదేహాన్ని చూసి ఆ ముసలి తల్లి బోరున విలపిస్తున్న తీరుతో అందరూ కన్నీటి పర్యాంతం అయ్యారు. ఇంటికి రా కొడుగా కలిసి బ్రతుకుదాం అంటే ఇలా శవమై తిరిగి వస్తావా అని బాషలో పిలపిస్తుండటం చూసిన బందువులు మరింత రోధనకు గురైయ్యారు పుర్వర్తిలో ఉన్న ఏడు గుంపుల ప్రజలు చిన్ననాటి సహచరుల కుటుంబ సభ్యుల ఆర్తనాధాల మధ్యలో హిడ్మా రాజే మృతదేహాలకు ఆదివాసీల సాంప్రదాయ ప్రకారం అంత్యక్రియలు లాంఛనంగా పూర్తిచేసారు.

### అడుగడుగునా ఆంక్షలు

హిడ్మాను కడసారి చూసేందుకు బయలుదేరిన ఆదివాసీలకు అడుగడుగునా భద్రతా బలగాలు ఆంక్షలు విదించారు. పువ్వర్తి గ్రామానికి వెళ్లే రహదాలను దిగ్బంధనం చేసి అటుగా ఎవ్వరినీ వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. హిడ్మాను చూసేందుకు అధిక సంఖ్యలో ప్రజలు వస్తే భద్రతకు విఘాగం కలుగుతుందని బావించిన పోలీస్ ఉన్నతాధికారుల అనుమతి నిరాకరించారు. మీడియాను సైతం అక్కడకు పంపేందుకు నిరాకరించారు. ముందస్తుగా వెళ్లిన వారికి అడ్డంకులు లేకున్నా తర్వాత ఎవ్వరినీ అనుమతించలేదు.

### మూగబోయిన సెల్ సేవలు

భద్రతా కారణాల రీత్యా దండకారణ్యంలో ఉన్న సెల్ సిగ్నల్స్ ను ముందస్తుగానే నిలిపివేసారు. ఎవ్వరి సెల్ ఫోన్స్ పనిచేయకుండా జామర్లు ఏర్పాటు చేసినట్లు తెలిసింది.

### అస్తమించిన ఎర్ర సూరీడు

పచ్చని అడవిలో ఆకాశం ఎత్తుకు ఎదిగి న నిండైన చెట్ల మధ్యలో అక్కడ వెసిన చిన్న గుడిసెలు. ఆ గుడారాలు లాంటి గుడిసెల్లో అభంశుభం తెలియని ఆదివాసీలు కలుషితం లేని వాతావరణంలో నిహిస్తున్న మురియా ఆదివాసీ జాతికి చెందిన మడివి హిడ్మా మాంజుకి సరిగ్గా 43ఏళ్ల క్రితం జన్మించాడు. మడివి దేవా అలియాస్ (హిడ్మా) సంతోష్ చిన్నతనం నుండి చలాకీతనంగా ఉంటు అందరితో కలుపుగోలుగా తిరిగిన యువకుడు ఏదవ తరగతి చదివే సమయంలో సెలవలకు అప్పుడప్పుడూ ఇంటికి వచ్చిన క్రమంలో గ్రామంలోకి వచ్చే నక్సల్స్ పాటలకు డాన్స్ లకు ఆకర్షితుడై అతి పిన్న వయస్సులోనే ఉద్యమ బాట పట్టాడు. తెలివైన వ్యక్తి కావడంతో ఉద్యమంలో ఉంటూగా హిందీ ఇంగ్లీస్ బాషలపై పట్టు సాదించడంతోపాటు ఆయుధాల తయారీలోను తర్ఫదు పొందాడు. మావో ఉద్యమంలో అతి ముఖ్యమైన పిఎల్ జి ఏ 1వ బెటాలియన్ కి చీఫ్ వ్యవహరించి ఎన్నో ఎన్ కౌంటర్లలో భద్రతా బలగాలను హతమర్చి సంచలనం కలిగించాడు. అతి చిన్న వయస్సులోనూ మావోయిస్టు కేంద్రకమిటీ స్థాయికి ఎదిగి ఆదివాసీ జాతి వేగుచుక్కగా వెలుగొందాడు. 30 ఏండ్ల ఉద్యమ ప్రస్థానంలో ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొని కేంద్ర మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలకు మోస్టు వాండెట్ గా మారి ఆపరేషన్ కాగార్ ను సమర్థవంతంగా ఎదుర్కొని కేంద్ర నిఘా వర్గాల కన్నుకప్పు దండకారణ్యంలో కలియ తిరిగిన ఎర్ర సూర్యుడు కొన్నాళ్లు భద్రంగా ఉందామని ఇన్నాళ్లు కడుపున పెట్టుకొని కంటికి రెప్పలా కాపాడిన దండకారణ్యాన్ని వీడిన కొద్దిరోజులకే ద్రోహులు..? ఇచ్చిన సమాచారంతో ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ ( ఏవోబి )లో మారేడుమిల్లి టైగర్ జోన్ అటవి ప్రాంతంలో కురిసిన తుపాకీ గుళ్లకు అమరుడైన మడివి హిడ్మా ఎర్ర చరిత్ర నేటితో పరిసమాప్తం...కాగా హిడ్మా ఎన్ కౌంటర్ వెనుక నేటికి అనేక సందేహాలు వ్యక్తం అవ్వడం గమనార్హం.

## నేరడ జడ్పీహెచ్ఎస్

# పదో తరగతి విద్యార్థుల పరీక్ష రుసుముకు చేయూత

**చిట్యాల రూరల్, నవంబర్ 20, ప్రభాతవార్త :**

చిట్యాల మండలం నేరడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకయ్యే రుసుము భారంగా మార కూడదన్న ధ్యేయంతో సీనియర్ జర్నలిస్టు కాసోజు శంకరాచారి తన మిత్ర బృందంతో కలిసి ముందుకొచ్చి చేయూతనిచ్చారు. పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే 35మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.125 చొప్పున రూ. 4,375 పరీక్ష రుసుమును మీడియా జర్నలిస్ట్ నరేష్ ఆపాఠశాల ప్రధానో పాధ్యాయుడు జి.రామ్మోహన్ కు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా అనే మహా సంపదని ఎవరు ఎత్తుకెళ్లలేరని, విద్య మనిషికి వినయాన్ని, వివేకం, కీర్తిని ఇస్తుందన్నారు.

# రైతులు రహదారులపై ధాన్యాన్ని ఆరబెట్టి ప్రమాదాలకు కారకులు కావొద్దు

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండ ప్రభాతవార్త నవంబర్ 20** జిల్లాలో రైతులు ధాన్యాన్ని రోడ్లపై ఆర పోయడం వల్ల వాహన దారులకు ప్రయాణి కులకు ఇబ్బందులు కలిగి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా యని, రైతులు ఎవరు కూడా ధాన్యాన్ని రహదారుల పైన ఆరబోసి ప్రమాదాలకు కారకులు కాకూడదని జిల్లా యస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్లపై ప్రయాణించే వాహనా దారులు ధాన్యం రాసులను గమనించక ప్రమాదాలకు దారితీస్తున్నాయని వివరించారు. ప్రత్యేకంగా రాత్రి సమయంలో రోడ్లపై ధాన్యాన్ని ఉంచి, రాళ్ల పెట్టడం, నల్ల కవర్ కప్పడం వల్ల ధాన్యం కుప్పలు కనబడక, వాహనాలు ఢీకొని ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటువంటి ఘటనలు మానవ ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయని ఇలాంటి ఘటనలు అనేకం జరుగుతున్నాయని అన్నారు. రైతులు ధాన్యాన్ని రోడ్లపై ఎండబెట్టే సమయాల్లో రహదారుల పై కాకుండా ఇతర సముచిత ప్రదేశాలను ఆరబెట్టుకుంటూ ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు.

# తురక కాశాల పోరాటానికై ఏకం కావలి



రాష్ట్ర కమిటీ అధ్యక్షులు బడే సాబ్

ఇమాంపేటలో జెండా ఆవిష్కరణ

**తిప్పర్తి నవంబర్ 20 ప్రభాత వార్త** తెలంగాణ తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహీం గారు జిల్లాలోని 6 గ్రామాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మోలానా అక్బర్ ఖాన్ రాష్ట్ర కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఇమాంపేటలో మొదటి జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మాటాడుతూ... తురక కాశాల పోరాటానికై అందరూ ఏకం కావలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు బడే సాబ్, ప్రధాన కార్యదర్శి షరీఫ్, లీగల్ సెల్ అడ్వైసర్ సయ్యద్ యమిన్ బాషా, యాదాద్రి జిల్లా అధ్యక్షులు షేక్ కరీం, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మోలానా. షేక్ రంజాన్ షేక్ లతీఫ్ షేక్ అలీ షేక్ కమల్ షేక్ మహమూద్ షేక్ మోలానా. షేక్ భాష పాల్గొన్నారు

# గుత్తా అమిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**చిట్యాల రూరల్, నవంబర్ 20, ప్రభాతవార్త :**

చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం తెలంగాణ డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ లో చేరిన సాగర్ల వెంకన్న, పెండ్యాల ప్రభు, కొత్త పెంటయ్య, ఉయ్యాల లక్ష్మయ్య, రూపని రమణ, రూపని అశోక్, రూపని వెంకటయ్య, పాకాల పెద్ద పెద్దులు, గుండెగోని గోపాల్ తో పాటు పలువురికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యం లో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపిటీసీ పోలగోని స్వామి, సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, మాజీ ఉప సర్పంచ్ ఉయ్యాల లింగయ్య గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జ్ పట్ల జనార్దన్, జనపాల శ్రీను, సాగర్ల భిక్షం, కురుపటి లింగయ్య, పాకాల దినేష్, బొడ్డు శ్రీను, గుత్తా రవీందర్ రెడ్డి, ఉయ్యాల నరేష్, మేడబోయిన శ్రీను, రూపని భిక్షం, రూపని యాదయ్య పాల్గొన్నారు.

# నూతనకల్‌లో మోసాలకు పాల్పడుతున్న వే బ్రిడ్జి నిర్వాహకులు

*తల్లాడ, నవంబర్ 20, ప్రభాతవార్త*

మండల పరిధిలోని నూతనకల్‌లో ఉన్న శివ శక్తి వేబ్రిడ్జి నిర్వాహకులు రైతులను దగా చేస్తున్నారని రైతు సంఘం జిల్లా నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి ఆరోపించారు. కుర్నవల్లిలో రైతులు పండించిన ధాన్యం మిల్లులకు తరలించే సమయంలో నూతనకల్‌లో ఉన్న శివ శక్తి వే బ్రిడ్జి లారీలు కాటా వేయగా ఒక్కో లారీకు 10 క్వింటాళ్ళ తేడా వస్తుందని




ఆరోపించారు. ధాన్యాన్ని తరలించే సమయంలో అనుమానం వచ్చి తల్లాడలోని వేరే వే బ్రిడ్జిల వద్ద కాటా వేయించగా తేడా గమనించడం జరిగిందని, ఈ వే బ్రిడ్జి వలన ఎంతో మంది రైతులు నష్టపోయారని తూనికల కొలతల శాఖ అధికారులు తక్షణమే వే బ్రిడ్జిను పరిశీలించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణపు కృష్ణయ్య, కళ్యాణపు వీరయ్య, పోతురాజు కోటయ్య, పామర్తి సత్యం, వెంకటేశ్వరరెడ్డి, ఎక్కిరాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు రక్ష చట్టంపై అవగాహన అలవర్చుకోవాలి

*కామేపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త:18*

ఏళ్ల లోపు పిల్లలు వేధింపులు,లైంగిక దాడి నుండి రక్షి ంచడానికి రూపొందించి న చట్టమే ఫోక్సో చట్టమని ఐసిడిఎస్ కామేపల్లి ప్రాజెక్టు ఆఫీసర్ నారపరాజు దయామణి అన్నారు.ఈ చట్టంపై పిల్లలు అవగాహన అలవర్చుకోవాలని కోరారు. మండల కేంద్రమైన కామేపల్లిలోని ప్రభు త్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలోఫోక్స్ చట్టంపై గురువారం అవగాహన



కా ర్యక్రమం నిర్వహించారు.ఫోక్సో చట్టం 2012 ను వివరించారు.ప్రస్తుత పరిస్థితు లలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్య లు,సమస్యలు రాకుండా బయటపడే మార్గాలు,పిల్లల ప్రవర్తన ఏ విధంగా ఉండాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు.అవసరమైన సమయంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ సూపర్వైజర్లు పారుపల్లి లక్ష్మి ,త్రి వేల్పుల లలితమ్మ, కృష్ణకుమారి,పాఠశాల హెచ్ ఎం నెహ్రూ,ఉపాధ్యాయులు,వార్డెన్ స్వర్ణలత,సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం వేగంగా కొనాలి.. డబ్బులు వెంటనే చెల్లించాలి

*.వైరా టౌన్ నవంబర్ 20 ( ప్రభాతవార్త)*

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా ధాన్యం కొనుగోలు జరపాలని, కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు వెంటనే రైతులకు చెల్లించాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం వైరా వ్యవసాయ మార్కెట్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిపిఎం బృందం పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలోని సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన గన్నీ సంచులు సరఫరా చేయాలని, కాటా వేసిన ధాన్యం బస్తాలను వెంటనే తరలించాలని అన్నారు. ప్యాడీ డ్రైయర్ మిషన్ వల్ల రైతులకు ఖర్చు పెరుగుతుందని తెలిపారు. ప్యాడీ డ్రైయర్ మిషన్ లో గంటకు ఐదు లీటర్ల డీజిల్ కాలుతుందని, గంటకు కేవలం



8 శాతం తేమ మాత్రమే తగ్గుతుందని,20 బస్తాల ధాన్యానికి సుమారు 5000 రూపాయల ఖర్చు అవుతుందని, ఇది రైతులకు భారం అని అన్నారు. ప్యాడీ డ్రైయర్ మిషన్ ఖర్చును ప్రభుత్వం భరించాలి డిమాండ్ చేశారు. ప్రభుత్వం, అధికారులు రైతులకు అండగా నిలబడాలని, రైతులకు ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలలోని సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, నాయకులు గుడిమెట్ల రజిత, హరి వెంకటేశ్వరరావు, పైడిపల్లి సాంబశివరావు, గుడిమెట్ల మోహనరావు, కొంగర సుధాకర్, కామినేని రవి, బెజవాడ వీరభద్రం, గొల్లపుడి ప్రకాశరావు, అమరనేని కృష్ణ, చిత్తోజు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సెల్ఫోన్లను పక్కనపెట్టి పుస్తకాలపై దృష్టి సారించాలి : కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి రూరల్ నవంబర్ 20 ప్రభాతవార్త*

: జాతీయ గ్రంథాలయ వారోత్స వాల ముగింపు సమావేశం లో భాగంగా గురువారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చైర్మన్ ఎండి. అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ శ్రీ హనుమంతరావు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం సుధీర్ హాజరై జ్యోతి ప్రజ్వాలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెల్ ఫోన్లు పక్కనపెట్టి పుస్తకాలపై దృష్టి సాధించాలని తెలిపారు. శాసనసభ్యులు మాట్లాడుతూ ఎలా ఎలక్ట్రానిక్ వస్తువులకు, సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని కోరారు. నిధులు కేటాయించి జిల్లా పరిధిలోని గ్రంథాలయాలను అన్ని విధాల అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన నృత్య పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల తో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా నాయక్, భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సి పల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్,బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, మాజీ గ్రంథాలయ కమిటీ డైరెక్టర్ పోలిశెట్టి అనిల్ కుమార్,శెట్టి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.మాజీ మున్సి పల్ చైర్మన్ బర్రె జహంగీర్ గారు, పోతంశెట్టి వెంకటేశ్వర్లు శ్రీ పింగల్ రెడ్డి గారు, శ్రీ బట్టు రామచంద్రయ్య గారు, బాలేశ్వర్ గారు, బీబీనగర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీ సత్తి రెడ్డి గారు, వలిగొండ మాజీ ఎంపీపీ నూతి రమేష్ గారు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీ దర్గాయి హరిప్రసాద్ గారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి దేవి చిత్రపటాలకు పూలమాల అలంకరణ తో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ శ్రీ బీర్ల అయిలయ్య గారు మరియు భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ గ్రంథాలయాలను తమ నిధులతో అభివృద్ధి చేస్తామని వారంలో రెండు రోజులైనా సెల్ ఫోన్లు పక్కన పెట్టి పుస్తకాలు చదవాలని గ్రంథాలయాలను సందర్శించాలని తెలిపినారు. జిల్లా కలెక్టర్ గారు తమ సందేశంలో ఎలక్ట్రానిక్ వస్తువులకు సోషల్ మీడియాకి దూరంగా ఉండాలని జిల్లాలోని గ్రంథాలయాలను డిజిటలైజ్ చేయాలని సూచించినారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గారు మాట్లాడుతూ జిల్లా కేంద్ర గ్రంథాలయంతో పాటు శాఖ గ్రంథాలయాలు కూడా అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. మిగత వారు తమ సందేశాన్ని వినిపించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి గారు గ్రంథాలయ నివేదిక చదివి వినిపించి నారు.ఈ కార్యక్రమంలో అతిథులు వారం రోజులపాటు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రశంసా పత్రాలు అందజేసినారు.

## నేరాలు-దారుణాలు

### భద్రాచలంలో పట్టుబడిన కల్తీ నెయ్యి తయారీ కేంద్రం

### రూ. 52 వేల విలువ గల కల్తీ నెయ్యి స్వాధీనం



*భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలో కల్తీ నెయ్యి తయారీ కేంద్రం పట్టుబడిన విషయం గురువారం తీవ్ర సంచలనమైంది. పోలీస్ శాఖ అధికారులకు పట్టణంలోని శ్రీరామ లాడ్జి నందు కల్తీ నెయ్యి తయారీ కేంద్రం నిర్వహిస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు ఫుడ్ సేఫ్టీ అధికారులతో పట్టణ ఎస్సై వి. సతీష్ తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో శ్రీరామ లాడ్జి వద్ద కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన మల్లికార్జున, కే.శ్రీనివాస్, శిఖరేశ్వర, కే.మల్లికార్జునలను అదుపులోకి తీసుకున్నారు. అదేవిధంగా కల్తీ నెయ్యి తయారీకి ఉపయోగించిన పరికరాలను, వస్తువులను, 65 కేజీల కల్తీ నెయ్యిని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్వాధీనం చేసుకున్న కల్తి నెయ్యి విలువ సుమారు రూ.52వేలు ఉంటుందని ఫుడ్ సేఫ్టీ అధికారులు అంచనా వేశారు.

### చీరలే కాదు రూ.2500 హామీ అమలు చేయాలి



*కారేపల్లి నవంబర్ 20 ప్రభాతవార్త*

మహిళలకు బతుకమ్మ చీరలతో పాటు మహిళలకు ఇచ్చిన రూ.2500 హామీని అమలు చేయాలని ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి డిమాండ్ చేశారు. గురువారం జరిగిన ఐద్వా సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు ను ప్రభుత్వం మరిచిందన్నారు. మహిళలను లక్షాధికారులు చేసే మహాలక్ష్మి ్మ పథకం అమలుకు నోచుకోలేదని, అమలు చేస్తున్న ఉచిత బస్ ప్రయాణం పల్లెవాసు లకు అందటం లేదన్నారు. బస్సుల సంఖ్య తగ్గించడంతో ప్రయాణం కష్టతరంగా మారిందన్నారు. s ఖమ్మం!!గాదెపాడు, ఖమ్మం !! చీమలపాడు బస్‌లను రద్దు చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఉచిత ప్రయాణం నుండి తప్పించుకోవటానికే ఆర్టీసీ బస్‌ల రద్దు చేపట్టారన్నారు. బస్‌లతో రద్దుతో ప్రయాణికులతో పాటు విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ అధికారులు స్పందించి రద్దు చేసిన ఆర్టీసీ బస్‌లను పునరుద్దించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీతమ్మ, కరపటి రాంబాయమ్మ,ఐద్వా నాయకురాలు మేకల స్వరూప, పోతర్ల సునీత, చల్ల మల్లమ్మ, సురపాక ధనమ్మ అజ్మీర జ్యోతి, వజ్జా లక్ష్మి , కేశగాని నీలిమ, హైమావతి, లలితమ్మ, అరుణ, నిర్మల ఉన్నారు.

### ప్రమాదవశాత్తు కాలువలో పడి వ్యక్తి మృతి

*కారేపల్లి నవంబర్ 20 ప్రభాతవార్త*

పేరుపల్లి గ్రామానికి చెందిన శంకర్ బ్యాంకు పని మీద శంకర్ మూడు రోజుల క్రితం వెళ్లి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టగా గురువారం కొత్త తండా గ్రామ సమీపంలో పంట కాలవ యందు శవమై కనిపించాడు. పోలీసుల కథనం ప్రకారం సింగరేణి మండలం పేరుపల్లి గ్రామానికి చెందిన అజ్మీర శంకర్(54) మూడు రోజుల క్రితం మాదారం డోలమైట్ టౌన్షిప్ బ్యాంకు నందు పని ఉందని బయలుదేరి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు శంకర్ ఇంటికి రాకపోవడంతో చుట్టుపక్కల పరిసరాల్లో గాలింపు చర్యలు చేపట్టుతున్న క్రమంలో కొత్త తండా గ్రామం నుండి గుంపెళ్ళగూడెం గ్రామానికి వచ్చే పొలాల పంట కాలువలో పడి మృతి చెందినట్లుగా గుర్తించారు. దీనికి సంబంధించి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కారేపల్లి ఎస్సై భైరు గోపి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# తండ్రి జ్ఞాపకార్థం యాచకులకు పేదవారికి రగ్గులు పంపిణీ

## టీ ట్రైప్స్ అధినేత యడారి శివ రామకృష్ణ



బూర్గంపహాడ్ ,నవంబర్ 21, ప్రభాతవార్త: బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక టీ ట్రైప్స్ అధినేత యడారి శివరామకృష్ణ తన తండ్రి ఎడారి సీతారాములు జ్ఞాపకార్థంగా సారపాక పరిసర ప్రాంతాల్లో, బూర్గంపహాడ్ గ్రామాలలో బస్టాండ్ నందు ఆలయాల వద్ద గల యాచకులు, పేదవారు చలితో ఇబ్బంది పడుతున్న వారికి తన వంతు బాధ్యతగా సహాయం అందించాలని దృక్పథంతో తన సొంత ఖర్చులతో సుమారు 80 మందికి గురువారం రగ్గులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థం పేదవారికి చలి నుండి రక్షించుకునేందుకు రగులు అందజేయడం ఆనందంగా ఉందని అన్నారు. తన తండ్రి జ్ఞాపకార్థం భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. తనకు సహకరిస్తున్న మిత్రులు గార్లపాటి సుధాకర్, బనాత రాజా, గంటా సాయిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కుటుంబ సభ్యులు యడారి సాయి విష్ణు, యడారి సాయి మనోజ్, యడారి అచ్చారావు, నరసమ్మ, యడారి దుర్గ, నందిని, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్‌ను కలిసిన బెస్ట్ ప్రాక్టీస్ ఉపాధ్యాయుడు



దుమ్ముగూడెం,ప్రభాతవార్త : రాష్ట్ర ఎస్సీఈఆర్టీ కార్యాలయంలో డైరెక్టర్ రమేష్‌ను దుమ్ముగూడెం మండలం సింగవరం గ్రామపంచాయతీ పెద్దపాడు ఎంపీపీఎస్ పాఠశాల ఎస్‌జీటీ ఉపాధ్యాయుడు మళ్ళా మోహన్‌కుమార్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవల బెస్ట్ ప్రాక్టీస్ ఎస్‌జీటీ ఉపాధ్యాయుడుగా మోహన్‌కుమార్ జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎంపికై జాతీయ స్థాయిలో నిర్వహించిన సీసీఆర్టీ ట్రైనింగ్‌కు న్యూఢిల్లీ, రాజస్థాన్, జార్ఖండ్ తదితర ప్రాంతాలకు 21 రోజుల పాటు శిక్షణ పొందుటకు ఎంపికై ట్రైనింగ్ పూర్తి చేసుకుని తిరిగి వచ్చాడు. వివిధ స్థాయిల్లో తన ప్రతిభను చాటి బెస్ట్ ప్రాక్టీసర్‌గా పలువురు అధికారుల మన్ననలు పొంది జాతీయ స్థాయికి ఎంపిక చేసినందుకు కృతజ్ఞతా భావంతో ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంకు చెందిన స్వామి వారి వస్త్రాలతో డైరెక్టర్‌ను సత్కరించి స్వామి వారి ప్రసాదాన్ని అందించారు. కళ్యాణ తలంబ్రాలు, ముత్యాలతలంబ్రాలు కూడా డైరెక్టర్‌కు అందజేసి భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ధనుర్మాస ఉత్సవాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా మోహన్‌కుమార్‌ను ఏజెన్సీ ప్రాంతంలోని విద్యార్థులకు అందుతున్న విద్యపై డైరెక్టర్ రమేష్ అడిగి తెలుసుకున్నారు.

# హలో మాల చలో ఢిల్లీ..

## రాజ్యాంగ హక్కుల సాధన దళితుల ఐక్యత సభ విజయవంతం చేద్దాం..

## జాతీయ మాల మహానాడు జిల్లా ఉద్యోగ సంఘ అధ్యక్షులు పుట్టి శ్రీనివాసరావు రావు



సారపాక, నవంబర్ 21, ప్రభాతవార్త: బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక లో ఐటిసి పిఎస్పిడీ భద్రాచలం యూనిట్ ఈస్ట్ గెట్ వద్ద జాతీయ మాల మహానాడు జిల్లా ఉద్యోగ సంఘం అధ్యక్షులు పుట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు వాసుమల్లసుందర్రావు, జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి లతో కలిసి గురువారం హలో మాల చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన సభ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలల రాజ్యాంగ హక్కుల సాధన కోసం హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 26 నిర్వహించనున్నట్లు పైన తెలిపారు. మాలలపై జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ ,రాజ్యాంగ విరుద్ధంగా జీవోనెంబర్ 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పునః సమీక్షించాలని అలాగే ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు.నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, భారత కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ చిత్రం ముద్రించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల మహిళా నాయకురాలు మేకల శేషమ్మ , మేకల రాజేష్. భరత్,వెంకటేష్,రవి,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# సిసిఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

## -సీపీయం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త: దుమ్ముగూడెం మండలంలోని వైయస్ భవన్‌లో ఎలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు శాఖా కార్యదర్శుల సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రభుత్వం దుమ్ముగూడెం మండలంలో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని కోరారు. చర్ల దుమ్ముగూడెం మండలాల్లో పెద్ద ఎత్తున పత్తి సాగు చేస్తున్నారని, కానీ వీరు అమ్ముకోవాలంటే ఇతర ప్రాంతాలకు వెళ్ళవలసిన పరిస్థితి వస్తుందని అన్నారు. దుమ్ముగూడెం మండలంలో సీసీఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తే రెండు మండలాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని, సీసీఐ నిబంధనల పేరుతో పత్తి కొనుగోలు నుంచి తప్పించుకో చూస్తుందని, ఈ నిబంధనల వల్ల పత్తి రైతులు సీసీఐ కి అమ్ముకోలేక తక్కువ రేట్ కి ప్రైవేటు వ్యాపారస్తులకు అమ్ముకునే పరిస్థితి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎలమంచి రవికుమార్, మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులకు మరణం చంద్రయ్య పర్సన జిల్లా కమిటీ సభ్యుల మర్మం చంద్రయ్య,కొర్స చిన్నమ్మ, మాజీ మండల కార్యదర్శి సరియం కోటేశ్వరావు కోటేశ్వరావు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బొల్లి సత్యనారాయణ, ఖాదర్ బాబు, కొమరం చంటి, మండల కమిటీ సభ్యులు సోడి రాంబాబు, సమ్మక్క, సర్నియ ప్రసాద్, గుడ్ల రాంబాబు, మీడియం జయ, పెనుబల్లి ప్రసాద్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# నందీశ్వరుడికి ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం,ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో పవిత్ర గోదావరి నది తీరాన వెలిసిన శివాలయం( నందీశ్వర ఆలయం)లో కార్తీకమాసం పాడ్యమి సందర్భంగా ఆఖరి రోజు నందీశ్వరునికి అభిషేకం వైభవంగా నిర్వహించారు.ఈ తరుణంలో దుమ్ముగూడెం గ్రామస్థులు పల్లకీల, రుక్మిణి, వారి కుమారులు కుటుంబ సమేతంగా, గ్రామస్థులు ముత్తైదువులతో నందీశ్వరునికి వేద మంత్రాల నడుమ కుంకుమ పూజ, పుష్పార్చన, నూతన వస్త్ర అలంకరణతో అంగరంగ వైభవంగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొని నందీశ్వరుని దర్శించి, స్వామి వారి కృపకు పాత్రలయ్యారు.






# తండ్రి జ్ఞాపకార్థం పేదలకు రగ్గులు పంపిణీ

భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :



యడారి శివరామకృష్ణ తన తండ్రి ఎడారి సీతారాము లు జ్ఞాపకార్థం గా గురువారం భద్రాచలం బస్టాండ్ వద్ద చలితో ఇబ్బంది పడుతున్న యాచకులు, పేదవారిని చూసి చలించిపోయి వారికి తన వంతు బాధ్యతగా సహాయం అందించాలని దృక్పథంతో తన సొంత ఖర్చులతో సుమారు 80 మందికి రగ్గులను అందజేశారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ యాచకులు, పేద వారు చలికాలం బయట బస్టాండ్ల వద్ద, ఆలయాల వద్ద ఎముకలు కొరికే చలిలో వణుకుతూ నిద్రిస్తున్న వారిని చూసి వారికి చలి తీవ్రత నుండి కొంత ఉపశమనం కలిగించడానికి నా వంతు సహాయంగా వారికి రగ్గులను అందించడం నాకు ఎంతో సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఇకపై ఇదేవిధంగా మా నాన్న జ్ఞాపకార్థం మై మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన గార్లపాటి సుధాకర్, బనాత రాజా, గంటా సాయి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యడారి సాయి విష్ణు, యడారి సాయి మనోజ్, యడారి అచ్చారావు, నరసమ్మ, యడారి దుర్గ, నందిని, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి :టిపిటిఎఫ్

భద్రాచలం టౌన్,ప్రభాతవార్త : గిరిజన సంక్షేమ విద్యారంగ, ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత నెల చివరి వారంలో గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్కి, ఈ నెల 15న భద్రాచలంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రికి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇచ్చినప్పటికీ నేటికీ సమస్యలు పరిష్కరించబడకపోవడం లేదా చర్చలు చేయబడకపోవడంతో అనివార్యముగా రెండవ దశ పోరాట కార్యక్రమంలో భాగంగా ఈనెల 24న అన్ని జిల్లాలలో గిరిజన సంక్షేమ కార్యాలయాల ముందు ఐటీడీఏల ముందు నిరసన ప్రదర్శన జరిపి మెమోరాండం సమర్పించబడుతుందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు, రాష్ట్ర అకడమిక్ సెల్ సభ్యులు మునిగడప రామాచారిలు ఉపాధ్యాయులకు తెలిపారు. గిరిజన విద్యా కళాశాలలో కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ పొందుతున్న గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులను కలుసుకొని మాట్లాడుతూ.... గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఇస్తున్న వృత్యంతర శిక్షణను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేయాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 24న ఐటిడీఏ భద్రాచలం కార్యాలయం ఎదుట, డిసెంబర్ 12న కమిషనర్ గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం హైదరాబాద్ ఎదుట టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన కలదని, ఈ నిరసన ప్రదర్శనలలో ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు, సిఆర్టిలు, డైలీ వేజెస్ వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ప్రధానోపాధ్యాయులు జిల్లా కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## యాజమాన్యం దృష్టి పెట్టాలి

**- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 20:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఉపరితల గనుల్లో ఏర్పడిన జనరల్ అసిస్టెంట్ ఖాళీలు భర్తీ కాక కార్మికులు నష్టపోతున్నారని యాజమాన్యం దృష్టి పెట్టాలని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఉపరితల విభాగం లో ఏర్పడిన జనరల్ అసిస్టెంట్ ఖాళీలను కొండాపురం అండర్ గ్రౌండ్ జనరల్ అసిస్టెంట్ కార్మికులతో త్వరితగతిన భర్తీ చేయాలని అందుకు స్థానిక యాజమాన్యం చొరవ చూపి కార్పొరేట్ యాజమాన్యం తో మాట్లాడి సర్క్యులర్ విడుదల చేయించాలన్నారు.ఏరియాలో ఉపరితల విభాగంలో ఇప్పటికే అనేక జనరల్ అసిస్టెంట్ ఖాళీలు ఏర్పడ్డాయని వాటిని భర్తీ చేయకుండా లక్ష్యాల సాధన కోసం కొండాపురం అండర్ గ్రౌండ్ లో పని చేసే జనరల్ అసిస్టెంట్ లను డిప్యూటేషన్ పై తీసుకొని పనులు చేయించడం మూలంగా వారంత కేటగిరి ప్రమోషన్ లకు దూరం అవుతున్నారని తద్వారా వారంత నష్టపోవడమే కాక వారి ఉజ్వల భవిష్యత్తు దెబ్బతింటుందన్నారు. డిప్యూటేషన్ పై ఉన్న జనరల్ అసిస్టెంట్ లు ఆయా గనులలో కేటగిరి యాక్టింగ్ పనులకు వెళ్తే ఆ యాక్టింగ్ లు ప్రమోషన్ పాలసీ వర్తించడం లేదని ఎంతో శ్రమ కోర్చి యాక్టింగ్ పనుల్లో




కష్టించి పని చేసిన జనరల్ అసిస్టెంట్ లకు నిరాశే మిగులుతుందన్నారు. వారి బంగారు భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుందని తెలియచేశారు.. ఉపరితల విభాగంలో ఏర్పడిన జనరల్ అసిస్టెంట్ ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేయకపోవడం మూలంగా. ప్రతి ఏడాది విడుదల చేసే టైం రేటెడ్ కేటగిరి ఖాళీలకు అర్హులైన జనరల్ అసిస్టెంట్ లు కనపడటం లేదని దానివల్ల ఆ కేటగిరి పోస్ట్ లు అన్ని కూడా బ్యాక్ లాగ్ పోస్ట్ ల కిందనే మిగిలిపోతున్నాయన్నారు. అందుకు ఉదాహరణ గత రెండు ఏళ్ళుగా మిగిలిపోయిన హెచ్ ఈ.యం యం కేటగిరి ఖాళీలే అని తెలిపారు. కార్మిక శ్రేయస్సు ను దృష్టిలో ఉంచుకొని యాజమాన్యం ఉపరితల జనరల్ అసిస్టెంట్ ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయాలని ఆయన యాజమాన్యాన్ని కోరారు. మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భ గని నందు పని చేస్తున్న జనరల్ అసిస్టెంట్ లతోనే ఉపరితల ఖాళీలను భర్తీ చేయాలని ఇప్పటికే స్థానిక యాజమాన్యం కు మణుగూరు టి బి జి కె యస్ నేతృత్వంలో వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు..ఈ సమావేశంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు, సుద్దాల సంపత్ కుమార్, దిశెట్టి రమేష్ బాబు, కోన వెంకటేష్, కమటం పరమేష్ కుమార్, ధారావత్ కృష్ణ, ఇమ్రాన్, కళ్యాణ్ కుమార్లు పాల్గొన్నారు

# ముగిసిన బాలల దినోత్సవ వారోత్సవాలు

**- పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్...**

కొత్తగూడెం, నవంబర్ 20 ప్రభాతవార్త:

బాలల దినోత్సవ వారోత్సవాల ముగింపు వేడుకలను జిల్లా సంక్షేమాధికారిణి స్వర్ణలత లెనినా ఆధ్వర్యంలో ఐడిఓసి మీటింగ్ హాల్ నందు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యార్థులు మంచి భవిష్యత్తు కొరకు నిర్దిష్ట లక్ష్యాన్ని కలిగి ఉండాలని, లక్ష్యసాధనలో ఎదుర్కొనే పరిస్థితుల వలన వారు మానసికంగా దృఢంగా ఉంటారు అని తెలిపారు. క్రీడల పట్ల శ్రద్ధ కలిగి ఉండాలి అని, ప్రతిరోజు చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు పాల్గొనాలి అని తెలిపారు. బాలికలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. చిల్డ్రన్ హోమ్ మణుగూరు బాలికలకు స్వెటర్స్, దుప్పట్లు వాటర్ బాటిల్స్ అందజేయడం జరిగినది. సంతకాల బ్యానర్ పై తమ తొలి సంతకం చేశారు. మూడు విశ్వామిత్ర చౌహాన్ కి జ్ఞాపిక ను ప్రశంస పత్రం అందజేశారు . రైఫిల్ ఈవెంట్ లో విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, మెడల్స్ అందజేశారు. గురుకుల పాఠశాల విద్యార్థినులు బాల్యం వివాహాల పై స్కిట్ మరియు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు . ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ( లోకల్



బాడీస్), జెడ్ పి సీఈఓ నాగలక్ష్మి, జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనినా, ఇంచార్జ్ డిఎమ్హెచ్ఓ డాక్టర్ ప్రసాద్, డాక్టర్ తేజస్వి, షీ టీం ఎస్ఐ రమాదేవి, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ షర్ఫుద్దీన్, జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి పరంధామ రెడ్డి, సిడిపిఓ లక్ష్మి ప్రసన్న పాల్వంచ ప్రాజెక్ట్, సిడిపిఓ పద్మశ్రీ కొత్తగూడెం ప్రాజెక్ట్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్, సూపరింటెండెంట్ శిరీష, మణుగూరు చిల్డ్రన్ హోమ్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి హరికుమారి , వినోద్, శేషయ్య, సఖి స్టాఫ్, డి హెచ్ ఇ డబ్ల్యు, చైల్డ్ హెల్ప్ లైన్ స్టాఫ్ , మణుగూరు చిల్డ్రన్ హోమ్ పిల్లలు, పాల్వంచ గురుకుల పాఠశాల విద్యార్థినిలు, సిబ్బంది తదితరులు

# ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు...

**- పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్...**

కొత్తగూడెం, నవంబర్ 20 ప్రభాతవార్త:

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనినా ఆధ్వర్యంలో ఐ.డి.ఓ.సి. మీటింగ్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ జితేశ్ వి. పాటిల్ జ్యోతి ప్రజ్వలన చేసి, కేక్ కటింగ్ చేసి ప్రారంభించారు. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు తమకు ఉన్న సమస్యలను కలెక్టర్ కు విన్నవించడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రస్తుత రోజుల్లో వయోవృద్ధులని కుటుంబ సభ్యులు నిరాదరణకు గురి చేస్తున్నారని, వారిని ఆలనా పాలన చూసుకునేవారు లేక ఒంటరితనంతో బాధపడుతున్నారని, పోషణ భృతి కొరకు సంబంధిత జిల్లా సంక్షేమ అధికారి, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్లు ద్వారా చట్ట ప్రకారం వయోవృద్ధులకు పోషణ భృతి కల్పించేలాగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని, వృద్ధులందరికీ ఇన్సూరెన్స్ స్కీమ్స్ గురించి స్పెషల్ క్యాంప్స్ కండక్ట్ చేపిస్తామని, గవర్నమెంట్ హాస్పిటల్ కొత్తగూడెం నందు స్పెషల్ క్యూ లైన్ మరియు జిరియాటిక్ వార్డులను ఏర్పాటు చేపించి వృద్ధులకు ఉత్తమ సర్వీస్ అందేలా ఏర్పాటు చేస్తామని, స్పెషలిస్ట్ డాట్ డాక్టర్స్ తో వేల్ నెస్ సెషన్స్ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం గురించి సంబంధిత అధికారులకు మాట్లాడి వారి సమస్యలు తీరుతామని, వయో వృద్ధులకు ముఖ్యంగా సైబర్ క్రైమ్స్ ఆన్లైన్ జరిగే ఫ్రాడ్ వల్ల చాలా ఇబ్బందులకు గురవుతున్నారని వాటిని అధిగమించడానికి అవేర్నెస్ సెషన్స్ కండక్ట్ చేపిస్తామని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ విద్యా చందన మాట్లాడుతూ... వృద్ధులకు చేయూత



పెన్షన్ 2016 రూపాయలు అందించడం జరుగుతుందని, కొత్తగా పెన్షన్ అప్లై చేసుకునే వారికి వెబ్సైట్ అందుబాటులో రాగానే అందరికీ తెలియజేసి దరఖాస్తు చేసుకునే చర్యలు తీసుకుంటామని తెలిపారు. 60 సంవత్సరాలు నిండిన వయవృద్ధ మహిళలు పదిమంది గ్రూపుగా ఉన్నట్లయితే వారికి బ్యాంకులో నుంచి రివాల్యుయేషన్ ఫండ్స్ వచ్చేలాగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వయవృద్ధులు ప్రతి ఒక్కరూ హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకునేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం వృద్ధాశ్రమ నిర్వాహకులకు, వయోవృద్ధుల అసోసియేషన్ సభ్యులకు, వయోవృద్ధుల సంక్షేమం కోసం సహాయ సహకారాలు అందిస్తున్న వ్యక్తులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విద్యా చందన, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు సురేష్, సందీప్, కృష్ణయ్య, శివప్రసాద్, యూసఫ్, శివ రామ్, భూషన్ రావు, వెంకటేశ్వర్లు, సిడిపివోలు లక్ష్మి ప్రసన్న, పద్మశ్రీ, కార్యాలయ సిబ్బంది వర ప్రసాద్, నరేష్, ప్రవీణ్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్, అంగన్వాడి టీచర్స్, వయోవృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరావుని కలిసిన, ఖమ్మం వర్తక సంఘం నూతన కమిటీ, సభ్యులు

ఖమ్మం నవంబర్ 20 గాంధీ చౌక్ ( ప్రభాతవార్త ):



గురువారం నాడు కొత్తగా ఏర్పడిన ఖమ్మం వర్తక సంఘం నూతన గా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి సోమ నరసింహరావు, ( జీ వై నరేష్ ) ఉపాధ్యక్షుడు బత్తిన నరసింహారావు, (బి ఎన్) కోశాధికారి తల్లాడ రమేష్ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన వర్తక సంఘం కొత్త కార్యవర్గాన్ని అభినందిస్తూ ఖమ్మం వ్యాపార అభివృద్ధికి, వాణిజ్య, రంగాల అభివృద్ధికి వర్తక సంఘం కీలకపాత్ర పోషిస్తుందని కొత్తగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు మరింత సేవాభావంతో పనిచేసి వ్యాపార వర్గాల సమస్యలు పరిష్కరించడంలో ముందుండాలని సూచించారు నూతన పాలకవర్గ సభ్యులు తమను ఆశీర్వదించి, శాలువాతో సత్కరించి నందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు భవిష్యత్తులో వ్యాపారవేత్తల కోసం మార్గదర్శకంగా, పారదర్శకతతో, నిబద్ధతతో పని చేస్తామని తుమ్మలకు హామీ ఇచ్చారు.

## పోలీసుల ఆధ్వర్యంలో జర్నలిస్టులకు క్రికెట్ క్రీడోత్సవాలు

**- రసవత్తరంగా కొనసాగిన పోలీస్ వర్సెస్ ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్**

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడటం తో పాటు మనుషుల్లో స్నేహవాన్ని పెంపొందిస్తాయని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు అన్నారు. ములుగు ఎస్పి డాక్టర్ శబరిష్ (ఐపిఎస్) ఆదేశానుసారం గురువారం వెంకటాపూర్ మండలంలోని నల్లగుంట గ్రామ శివారులో గల క్రికెట్ గ్రౌండ్లో పోలీస్ వర్సెస్ ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను ఎస్సై చల్ల రాజు నిర్వహించారు. జర్నలిస్టులను రెండు టీములుగా విభజించడంతోపాటును పోలీస్ టీమ్ ను సైతం ఏర్పాటుచేసి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను ఆడించారు. ఈ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ రసవత్తరంగా కొనసాగింది. ఏలాంటి ప్రాక్టీస్ లేకున్నప్పటికి జర్నలిస్టులు క్రికెట్ క్రీడలో అద్భుత ప్రదర్శనను కనబరిచారు. నల్లగుంట గ్రామ శివారులో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ జరుగుతున్న విషయాన్ని తెలుసుకొని చుట్టుపక్క గ్రామాల ప్రజలు యువత అధిక సంఖ్యలో తరలివచ్చి ఆటను వీక్షించారు. క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన జర్నలిస్టులను సెలెక్ట్ చేసి జిల్లాస్థాయికి ఎస్సై చల్ల రాజు ఎంపిక చేశారు. పోలీసు వర్సెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ కు నల్లగుంట మరియు లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన యూత్ సభ్యులు తమ వంతు సహాయ సహకారాలను అందజేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్ ఐ చల్ల రాజు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నీ ఉద్దేశించి మాట్లాడారు.. ములుగు జిల్లా కేంద్రంలో ఎస్పీ శబరిష్ (ఐపిఎస్) ఆధ్వర్యంలో పోలీస్ మరియు ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ త్వరలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే వెంకటాపూర్ మండల జర్నలిస్టులకు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగిందని, ఈ మ్యాచ్ లో అద్భుత ప్రదర్శన కనబరిచిన జర్నలిస్టులను ఎంపిక చేసి జిల్లా స్థాయిలో నిర్వహించే ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ కి ఎంపిక చేసినట్టు ఆయన తెలిపారు. ఎంపికైన జర్నలిస్టులను త్వరలో జిల్లా కేంద్రంలో నిర్వహించే ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ కి పంపించినట్లు ఆయన పేర్కొన్నారు. వెంకటాపూర్ మండల జర్నలిస్టులు క్రికెట్ క్రీడలో కనబరిచిన అద్భుత ప్రదర్శనను చూసి జిల్లా స్థాయిలో సైతం అద్భుత ప్రదర్శన కనబరచి మొదటి బహుమతి సాధించాలని ఆయన జర్నలిస్టులకు సూచించారు. ఈ క్రీడలకు సహకరించిన నల్లగుంట గ్రామస్తులతోపాటు యూత్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ చల్ల రాజు తో పాటు జర్నలిస్టులు రామిడి కృష్ణారెడ్డి, భేతి సతీష్ యాదవ్, రంగిశెట్టి రాజేందర్, ఒద్దుల మురళి, తీగల యుగంధర్, పిల్లలమర్రి శివ,కేతిరి బిక్షపతి, గోరంట్ల విజయ్, బానోత్ యోగి, మామిడిశెట్టి ధర్మ తేజ, దేశిని వినీల్, బీరెల్లి రవిరాజా, రామిడి కర్ణాకర్, బీమలాల్ నాయక్, మామిండ్ల సంపత్, తోపాటు యూత్ సభ్యులు రమేష్ నాయక్, సిద్దు, సురేష్, తిరుపతి, హరీష్, వినయ్, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# మాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు...

- వాటిలో ఎలాంటి వాస్తవాలు లేవు...
- సొంతవాళ్లే మాపై కుట్ర చేస్తున్నారు...
- మా అన్న ఇదంతా చేస్తున్నాడు...
- విలేఖరుల సమావేశంలో మహమ్మద్ రహమత్ ఖాన్



**పాల్వంచ రూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త:**

మా సొంతవాళ్లే మాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు... మమ్మల్ని బద్నామ్ చేస్తు అన్ని రకలుగా వేధిస్తున్నారని బాదితుడు మహమ్మద్ రహమత్ ఖాన్, అతని భార్య గులాబ్షాషా ఆవేదన వ్యక్తం చేసారు. పాల్వంచ ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ... తాము ప్రస్తుత పాల్వంచ ఒడ్డుగూడెం లో అద్దె ఇంట్లో ప్రస్తుతం ఉంటున్నామని, మంగళవారం మా అమ్మ ముంతాజ్ బేగం, మా అన్నయ్య సాబిర్ ఖాన్, మరో తమ్ముడు కలిసి మాపై చేసిన ఆరోపణలు, అవాస్తవం అని చెప్పారు. వాళ్లే మమ్మల్ని మానసికంగా వేధిస్తున్నారని, ఊళ్లో ఉండనివ్వకుండా ఇంటికి చూట్టాలు రానివ్వకుండా ఎక్కడ ఉపాధి దొరకనివ్వకుండా నన్ను బద్నామ్ చేస్తున్నారన్నారు. తాను బెదిరిస్తున్నట్లు తన తల్లి చేసిన ఆరోపణలలో నిజం లేదని, ఇదంతా మా అన్నయ్య పథకం ప్రకారం చేస్తున్నారన్నారు. మా ఇంటి నుండి రెండు నెలల క్రితం నేనే వాళ్ళ బెదిరింపులు భరించలేక బయటకు వచ్చేసానని, తాను బెదిరించే వాడినైతే నేనెందుకు ఇంట్లో నుండి బయటకు వచ్చేస్తానని, తాను అక్కడే ఉండి ఇంకా వేధింపులు గురీ చేసి ఇంటిని తీసుకునే వాడిని కాదా? అని నిలదీశారు. తనను ఇబ్బంది పెడుతు సూటిపోటి మాటలతో వేధిస్తుంటే ఇంటి మంచి బయటికి వచ్చేసామని, కూతుర్ని చూడటానికి తల్లి , చెల్లిని చూడడానికి అన్నయ్య ఇంటికి రాడా.. భసవతారక కాలినిలోని నా ఇంట్లో ఫంక్షన్ ఉంటే... నా బావమరిది ఇమ్రాన్ వస్తె అతని పై పోలిసులకు మా అమ్మ ద్వారా మా అన్నయ్య తప్పుడు సమాచారం ఇప్పించారని, పోలీసులు వచ్చి అప్పుడే విచారించి, తప్పుపై ఫిర్యాదని వెళ్లిపోయారని గుర్తుచేశారు. పోలిసులు న్యాయం గా పనిచేస్తూనారని, మావాళ్లే నన్ను బంధువర్గంలో బద్నామ్ చేస్తున్నారని, మానసిక ప్రశాంతత లేకుండా పోయిందన్నారు. మాకు చావే శరణ్యంగా ఉందని, మా పిర్యాదు పై పాల్వంచ రూరల్ పోలీస్ స్టేష లో కేసు నమోదు అయిందని తెలిపారు. దినితో మా అన్న ఇదంతా పథకం ప్రకారం బద్నాం చేస్తున్నారు. నా మేన మామ అఫ్రోజ్ నా కుటుంబంపై కక్ష సాధిస్తున్నాడని, గతంలో సూర్యపేటలో అతనిపై కేసు నమోదై ఉంది ఇదంతా ఆయన మనసు పెట్టుకొని మా అత్తయ్య వాళ్ళతో కలిసి చేస్తున్నాడని స్పష్టం చేసారు.

# శివాలయం హుండీ ఆదాయం రూ.3 లక్షల 33 వేల 58

**అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 20, ప్రభాతవార్త:**

అన్నపురెడ్డిపల్లి గ్రామంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమం గురువారం జరిగింది.దైవ దర్శనంకు విచ్చేసిన భక్తుల కనుకలార్థం ఆలయంకు వచ్చిన హుండీ ఆదాయ లెక్కింపు కార్యక్రమం.దేవాదాయ శాఖ భద్రాద్రి కొత్తగూడెం డివిజన్ ఇన్స్పెక్టర్ బెల్ సింగ్ సమక్షంలో జరిగింది.ఆలయ హుండీ ఆదాయం 3 లక్షల 33 వేల 58 రూపాయలు వచ్చిందని.గత హుండీ ఆదాయం లెక్కింపుతో పోల్చితే ఈసారి ఆదాయం 18 వేలు రూపాయలు పెరిగిందని. ఆలయ నిర్వహణాధికారి పాకాల వెంకటరమణ తెలిపారు. హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు,



డిసిసిబి బ్యాంకు మేనేజర్ బి రవి,క్యాషియర్ ముస్తఫా, ఆలయ పాలక మండలి సభ్యులు బోయినపల్లి వెంకటేశ్వరావు, కీసర కృష్ణయ్య ,ఆలయ సిబ్బంది సంపత్, అర్చకులు సత్యనారాయణ శర్మ, సాయిరాం శర్మ, గ్రామస్తులు దోసపాటి రాంబాబు, చిట్లురి రామచంద్రరావు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ సేవ ట్రస్ట్ సారథ్యంలో అన్న ప్రసాద వితరణ

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 20 ప్రభాతవార్త:**

కొత్తగూడెం పట్టణంలో గురువారం అన్నపూర్ణ సేవ ట్రస్ట్ సారథ్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్య అతిధులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము చౌదరి, కోనేరు చిన్ని పాల్గొని అన్నప్రసాద వితరణ ప్రారంభం చేశారు. ఈసందర్భంగా అతిథులు మాట్లాడుతూ... భవిష్యత్తులో ప్రతి పౌర్ణమి అమావాస్య రోజున ఈ కార్యక్రమం ఘనంగా జరుగుతుందని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూణెఓ



శ్రీనివాస్, మైనార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ పాషా, దళిత హక్కుల నాయకులు అంతడపుల.కృష్ణ, మాజీ సర్పంచ్ బండ.వెంకటేశ్వర్లు, అయబ్ ఖాన్, బహుజన నాయకులు ఉయ్యూరు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్త్ సైన్స్ యూనివర్సిటీకి సీఎం రాక...

- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**కొత్తగూడెం, నవంబర్ 20 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కొత్తగూడెం డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రానున్న నేపథ్యంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ప్రత్యక్షంగా పరిశీలించారు. యూనివర్సిటీ క్యాంపస్ మొత్తం పర్యటించిన కలెక్టర్ అకాడమిక్ బ్లాక్ రిపేర్ వర్క్స్, ఆడిటోరియం మరమ్మత్తులు, బాలుర కామన్ మెస్, బాలికల హాస్టల్ పనుల పురోగతిని పరిశీలించి సంబంధిత శాఖలతో వివరంగా చర్చించారు. ఆడిటోరియంలో మౌలిక వసతులు, సీటింగ్ ఏర్పాట్లు, స్టేజ్ సెటప్, లైటింగ్, ఎలక్ట్రికల్ పనులు వంటి అంశాలన్నీ నాణ్యతతో పూర్తవ్వాలని ఆయన సూచించారు. యూనివర్సిటీ పాత , కొత్త భవనాల సుందరీ కరణ, పార్కింగ్ ప్రాంతాల అభివృద్ధి, క్యాంపస్ అంతటా పరిశుభ్రత, లైటింగ్ పనులను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు-సలహాలు ఇచ్చారు. ముఖ్యమంత్రి ప్రారంభించే శిలాఫలకం ఏర్పాట్లను కూడా పరిశీలించి, దాని వద్ద ఏర్పాట్లు ఆకర్షణీయంగా, సముచిత ప్రమాణాలతో ఉండాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. విద్యార్థుల వసతి గృహాల్లో ఫర్నిచర్ అమరిక, నీటి సదుపాయాలు, శౌచాలయాల మరమ్మత్తులు, వసతి ప్రాంతాల





పరిశుభ్రత వంటి అంశాలను కూడా ఆయన సమీక్షించారు. క్యాంపస్ ఆవరణ మొత్తం పచ్చదనం ఉట్టిపడేలా మొక్కలు నాటడంతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జగన్మోహన్ రాజును కలెక్టర్ ప్రత్యేకంగా ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... యూనివర్సిటీ ప్రారంభోత్సవం జిల్లాకు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమమని, అన్ని ఏర్పాట్లు అత్యున్నత నాణ్యతతో పూర్తవ్వాలని సూచించారు. విద్యా రంగంలో జిల్లాకు ఇది ఒక ప్రధాన మైలురాయి అవుతుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం అన్ని శాఖల సమిష్టి బాధ్యత అని స్పష్టం చేశారు. అధికారులు అత్యంత వేగం మరియు శ్రద్ధతో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాస్, ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ అధ్యాపకులు




# విద్యుత్ ఘాతంతో గృహోపకరణాలు దగ్ధం...

**పాల్వంచ రూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త:**



పాల్వంచ మండలం రంగాపురం గ్రామంలో బానోత్ రవీందర్ ఇంట్లో విద్యుత్ ఘాతంతో గురువారం ఉదయం 11 గంటలకి ఇంట్లో ఎవరూ లేని సమయంలో విలువైన సామాగ్రి దగ్ధమయ్యాయి. టీవీ, ఫ్రీజ్, డబల్ కాట్ మంచం, మూడు క్వింటాల బియ్యం, 30,000 నగదు, ఇతర సామాగ్రి దగ్ధమయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న పాల్వంచ తహసిల్దార్ దారా ప్రసాద్, ఆర్. ఐ నలిన్ పరిశీలించారు. బాధిత నిరుపేద కుటుంబానికి న్యాయం చేస్తామన్నారు.

# 58 ఏళ్లనాటి "కాకర్ల భక్తాంజనేయ స్వామి" ఆలయం..

- "ధూప దీప నైవేద్య" పథకానికి చాలా దూరం..
- గ్రామస్తుల విజ్ఞప్తిని దేవాదాయశాఖ పట్టించుకోని వైనం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 20:**



మండల పరిధిలోని మొత్తం 24 గ్రామపంచాయతీల్లో మేజర్ గ్రామ పంచాయతీ కాకర్ల గ్రామం. ప్రధానంగా వ్యవసాయ, వ్యాపార నైపుణ్యంతో పాటు రాజకీయ, సామాజిక చైతన్యం కలిగిన గ్రామంగా పేరు ఉంది. అంతేకాక సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో కూడా కాకర్ల గ్రామం ముందు వరసన ఉంటుంది. కాకర్ల గ్రామంలో సుమారు 1250 కు పైగా కుటుంబాలు ఉండగా 3,200 మంది వరకు జనాభా ఉన్నారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన కాకర్ల గ్రామం కూడలిలో 58 ఏళ్ల నాడు నిర్మించిన భక్తాంజనేయ స్వామి ఆలయం కూడా ఉంది. ఆనాటి నుంచి గ్రామ ప్రజలు, భక్తుల ఇష్టదైవంగా భక్తాంజనేయ స్వామి నిత్య పూజలు అందుకుంటున్నాడు. గ్రామంలో భక్తాంజనేయ స్వామికి భక్తులతో కూడిన ప్రత్యేక కమిటీలు కూడా ఉన్నాయి. పండుగల వేళలతో సంబంధం లేకుండా భక్తులు చాలా మంది ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో స్వామివారిని దర్శించుకుంటారు. ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పిస్తారు. గ్రామంలోని ప్రజల ఆరాధ్య దైవంగా భక్తాంజనేయ స్వామికి పూజలు చేస్తుంటారు. 1967 సంవత్సరంలో గ్రామం ప్రధాన కేంద్రంలో భక్తాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి ప్రతిష్ట జరిగినట్లు చెప్పుకుంటారు. ఆనాటి నుంచి స్వామి దర్శనంతో పాటు భక్తులు స్వామి అనుగ్రహం పొందుతుంటారు. ఈ నేపథ్యంలోనే గ్రామ ప్రజలు, భక్తులు ఐక్యంగా భక్తాంజనేయ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసుకుంటారు. దసరా, దీపావళి, సంక్రాంతి వంటి పండుగల ప్రత్యేక సమయాల్లో ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. ఆలయ పూజారి భక్తాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పిస్తుంటారు. గ్రామీణ ప్రాంతంలో ఎన్నో ఏళ్ల నుంచి ప్రాముఖ్యత కలిగిన భక్తాంజనేయ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ మాత్రం కనీస చర్యలు తీసుకోవడం లేదు. ధూప దీప నైవేద్య పథకానికి ఆలయాన్ని ఎంపిక చేయాలని గ్రామ ప్రజలు పలుమార్లు ఆ శాఖ అధికారులకు విజ్ఞప్తులు చేశారు. కానీ దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు మాత్రం అసలు పట్టించుకోవడం లేదని పలువురు బాధను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా స్థాయి ఉన్నతాధికారులు స్పందించి అన్ని అర్హతలు ఉన్న కాకర్ల భక్తాంజనేయ స్వామి ఆలయాన్ని ధూప దీప నైవేద్య పథకానికి ఎంపిక చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నాగిలిగొండలో విద్యార్థులకు బ్యాగుల పంపిణీ..

**చింతకాని ప్రభాతవార్త నవంబర్ 20:**
మండల పరిధిలోని నాగిలిగొండ ప్రాథమిక పాఠశాలలో ఐఐఎఫ్ఎల్ సంస్థ మైక్రో ఫైనాన్స్ లిమిటెడ్, వైరా బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులను ఉచితంగా గురువారం పంపిణీ చేశారుఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రుబీనా బేగం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వారి విద్యా అవసరాల నిమిత్తం వారికి అవసరమైన విద్యా వస్తువులను అందజేయడం చాలా గొప్ప విషయమని స్వచ్ఛందంగా ఐఐఎఫ్ఎల్ సంస్థ అధికారులు ముందుకు వచ్చి పేద విద్యార్థులకు అందజేయటం హర్షించదగిన విషయమని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో ఐఐఎఫ్ఎల్ మైక్రో ఫైనాన్స్ సంస్థ డిఎం మీసాల నాగేంద్రబాబు, వైరా బ్రాంచ్ మేనేజర్ కమటం మహేష్ ప్రాథమిక పాఠశాల నాగిలిగొండ(హెచ్ఎం)



ఉపాధ్యాయులు జమ్ముల సురేష్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు ,ఐఐఎఫ్ఎల్ సంస్థ అధికారులు బానోత్ వెంకటేష్, మెరుగు చందు తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ శతాబ్ది ఉత్సవాల సభకు విరాళాల సేకరణ..

**చింతకాని ప్రభాతవార్త నవంబర్ 20:**
డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు చింతకాని మండల వ్యాప్తంగా మండల సమితి ఆధ్వర్యంలో విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఆయా గ్రామాల్లో విరాళాల సేకరణతో పాటు వాల్ రైటింగ్, గ్రామ శాఖల సమావేశాలను ఏర్పాటుచేసి ప్రచారాన్ని మామ్మురం చేస్తున్నారు. విరాళాల సేకరణ కార్యక్రమంలో భాగంగా గురువారం నాగిలిగొండ గ్రామంలో విరాళాలు సేకరణతో పాటు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ పోరాటాల పురిటి గడ్డ ఖమ్మంలో నిర్వహిస్తున్న సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు అధిక



సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, పార్టీ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు ,శాఖ కార్యదర్శి చాట్ల రమేష్, నాయకులు ఏపూరి నరసయ్య, షేక్ చిన్న జాన్, అరికోట్ల భాస్కర్, దమ్మాలపాటి శ్రీను, చాట్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

## నవ శకం, ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ...

**బోనకల్, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో ఉన్న వృద్ధాశ్రమంలో ఫోర్ ఫీలింగ్ కేర్ సెంటర్ నందు, గురువారం నాడు నవ శకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని. బోనకల్లు, చింతకాని, ముదిగొండ, మండలాల అధ్యక్షుల ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నవ శకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్, మీడియాతో మాట్లాడుతూ మండలంలోని అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న నేపథ్యంలో చలి తీవ్రత పెరుగుతుందన్నారు. వృద్ధులు ఇబ్బందులు కలగకుండా తమ వంతు సహాయం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండలం.ఇన్చార్జి, అంబేద్కర్ నాగరాజు,బోనకల్లు ఇన్చార్జి తోటపల్లి సురేష్, ముదిగొండ మండల ఇన్చార్జి, నారా బాబు సైదులు, చింతకాని మండలం మాజీ ఎంపీపీ, పూర్ణయ్య, మధిర నియోజకవర్గం స్వేరో. అధ్యక్షులు శాంపొంగు శ్యామ్, సిపిఐ మండల అధ్యక్షులు యంగల ఆనందరావు, కలకోట ఎంపిటిసీ కనకయ్య, తోటపల్లి తిరుపతిరావు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మద్రి కరణం, ఇరుగు పుల్లారావు, మంద అశోక్, అరుణ్ సిపిఐ సీనియర్ నాయకులు ఏసు, నాగిలిగొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజశేఖర్, నాగలవంచ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష రూపాయల విలువైన ఐదు ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసిన సీఐ మురళి

**ముదిగొండ ప్రభాతవార్త :**
ముదిగొండ మండలంలోని వివిధ ప్రాంతాల వారు వివిధ ప్రదేశాలలో సెల్ ఫోన్లు పోగొట్టుకొని ముదిగొండ పోలీస్ స్టేషన్ను సంప్రదించగా వారు పోగొట్టుకున్నా సెల్ ఫోన్ వివరాలను సేకరించిన పోలీసులు సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి పోగొట్టుకున్న ఫోన్లను గురువారం బాధితులకు అందజేసినట్లు సిఐ వడ్డేపల్లి మురళీ తెలిపారు.సుమారు లక్ష రూపాయల విలువ చేసే ఈ ఫోన్లను రికవరీ చేయడంలో కీలకంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని సిఐ మురళీ





అభినందించారు. తమ ఫోన్లు తిరిగి అందించడంలో చూపిన సహకారం కోసం బాధితులు సిఐ మురళీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ హరిత, ఏఎస్ఐ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ముత్తారం రామాలయంలో వైభవంగా కోటి దీపోత్సవం

**ముదిగొండ ప్రభాతవార్త :**
కార్తీక మాస గురువారం సందర్భంగా ముత్తారం గ్రామ





పరిధిలో రెండో భద్రాద్రి రాముడిగా ప్రసిద్ధిచెందిన రామాలయ దేవాలయంలో కోటి దీపోత్సవాన్ని గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆలయ పాలకవర్గం, ఈవో ఆధ్వర్యంలో అర్చకులు బొర్ర వాసుదేవచార్యులు, శ్రీనివాసచార్యుల నేతృత్వంలో ప్రత్యేక పూజలు, దీపప్రదానం కార్యక్రమాలు నిర్వహించబడాయి.మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో దీపాలు వెలిగించి పూజలు చేశారు. వినూత్నంగా అలంకరించిన దీపాలంకరణ భక్తులను విశేషంగా అలరించింది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలి వచ్చి రాముడిని దర్శించుకొని పూజలు చేశారు.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తక్కెర్రి జీవన్ కుమార్, పాలక మండలి సభ్యులు, ధర్మకర్తలు, దాతలు, అర్చకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## సిపిఐ ప్రచార జాతాను జయప్రదం చేయండి

### - సిపిఐ మండల కార్యదర్శి యంగల

**బోనకల్, ప్రభాతవార్త :**



ఈ నెల 21న సిపిఐ బస్సు ప్రచార జాతా వైరాకు సాయంత్రం 4 గంటలకు చేరుతుందని, ఈ జాతాను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కోరారు. మండలంలోని ముష్టికుంట్లలో సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఐ ముఖ్యుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ... డిసెంబర్ 26న ఖమ్మం పట్టణంలో జరిగే సిపిఐ వందేళ్ల ఉత్సవాల ముగింపు భారీ బహిరంగ సభ విజయవంతానికి పార్టీ తరపున మూడు ప్రచార బస్సు జాతాలను నిర్వహిస్తుందన్నారు. ఒక బస్సు ప్రచార జాతా నవంబర్ 15 నుంచి 21 వరకు గద్వాల నుంచి ప్రారంభమై కొత్తగూడెం వరకు సాగుతుందని అన్నారు. మండలంలోని ఆయా శాఖలు, కార్యదర్శులు, ప్రజా సంఘాలు, వామపక్షవాదులు, సిపిఐ సానుభూతి పరులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రచార జాతాను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఆకెన పవన్, శాఖా కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, ఏఐకేఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు, నాయకులు బొడ్డుపల్లి బసవయ్య, బోళ్ల ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో సిపిఐ జనసేవాదళ్ శిక్షణ

**మణుగూరు, ప్రభాత వార్త, నవంబర్ 20:**
మణుగూరులో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జన సేవాదళ్ శిక్షణ కార్యక్రమాన్ని గురువారం మణుగూరు పట్టణం లోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ గ్రౌండ్ లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం ప్రారంభించి మాట్లాడారు. దేశ వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలు ఖమ్మం నగరంలో కనివిని ఎరుగని రీతిలో 5 లక్షల మంది తో భారీ ప్రదర్శన ,మీటింగ్ నిర్వహించనున్నామని, దీనికి 40 దేశాలనుండి ప్రతినిధులు , జాతీయ నాయకులు హాజరు కానున్నారని,దీనికి రెడ్ షర్ట్స్ వాలంటరీ ఎర్ర జెండా కవాతు,ముందు భాగాన నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి,జిల్లా కార్యవర్గ సభ్యులు పహీం,, మణుగూరు మండల పట్టణ కార్యదర్శిలు లు జక్కుల రాజబాబు,



దుర్గాల సుధాకర్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్ ,జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు,ఎడారి రమేష్, అశ్వాపురం మండల కార్యదర్శి అనంతనేని సురేష్,, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు రాయల భిక్షం గద్దం వెంకటేశ్వర్లు, మహిళా సమైక్య కార్యదర్శు సమ్మక్క ప్రమీల చిదెం ఉష, పట్టణ సహాయ కార్యదర్శి తోట రమేష్, మండల సహాయ కార్యదర్శి వేర్పుల నరేష్ కొత్తపల్లి సీతారాములు, ఆదెర్ల సురేందర్ ,ఉమర్, పవన్ సాయి, అక్కినపల్లి నాగేంద్రబాబుల తో పాటు సుమారు 100 వాలంటరీలు

# రైతుల శ్రేయస్సుకై సహకార సంఘాల బలోపేతానికి సహకరించాలి

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల...**

**- హైదరాబాద్‌లో కొత్వాలకు ఘన సన్మానం...**

**పాల్వంచ టౌన్, నవంబర్ 20 ప్రభాతవార్త:**

రైతుల శ్రేయస్సుకై సహకార సంఘాల బలోపేతానికి సహకరించాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. 72వ అఖిలభారత సహకార వారోత్సవాల ముగింపు సందర్భంగా హైదరాబాద్ గన్ ఫౌండరీ లోని సహకార విద్య శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో గత మూడు పర్యాయాలుగా సొసైటీ అధ్యక్షునిగా ఎన్నికై విశేషసేవలు అందించిన వారిని సన్మానించారు.

**- హైదరాబాద్ లో కొత్వాలకు ఘన సన్మానం...**

కొత్వాల శ్రీనివాస్ రావు రెండుసార్లు ఉత్తమ సొసైటీ అధ్యక్షునిగా పాల్వంచ సొసైటీని రాష్ట్రంలోనే ద్వితీయ ఉత్తమ సొసైటీ అవార్డులు పొందేలా కృషి చేశారు. డిసిసిబి డైరెక్టర్ గా డిసిఎంఎస్ చైర్మన్ గా రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ గా గత 21 సంత్సరాలుగా పాల్వంచ సొసైటీ అధ్యక్షుని గా రైతాంగానికి సేవలందిస్తున్న కొత్వాల శ్రీనివాసరావును ఘనంగా సన్మానించారు. ఆయనతో పాటు కొత్తగూడెం సొసైటీ అధ్యక్షునిగా కొనసాగుతున్న మండే వీర హనుమంతురావు, చర్ల సొసైటీ అధ్యక్షుడుగా ఉన్న పరుచూరి రవికుమార్ లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి వారిని ఎంపిక చేసి గురువారం హైదరాబాదులో వారిని శాలువా,మెమెంటో,ప్రశంసా పత్రంతో సన్మానించారు. ఈ సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ... సహకార రంగంతోనే రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సహకార విద్యా శిక్షణ సంస్థ తెలంగాణ సహకార యూనియన్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నపూర్ణ, నల్లగొండ డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి,నాప్స్ కాబ్ వైస్ చైర్మన్, కరీంనగర్ డిసిసిబి చైర్మన్ కొండూరు రవీందర్ రావు, కేసీటీసీ పొనగంటి రాజయ్య సీనియర్ సొసైటీ అధ్యక్షులను శాలువా మెమంటోలతో సత్కరించారు.



అవార్డు అందుకుంటున్న కొత్వాల

# ఏరియాలో కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ పోటీలు...

**ఈనెల 28 నుంచి 30 వరకు టోర్నమెంట్ నిర్వహణ**

**ఏర్పాట్లు పరిశీలించిన ఏరియా జీఎం**

**రుద్రంపూర్, నవంబర్ 20 ప్రభాతవార్త:**

ఈ వార్షిక సంవత్సరం 202526 లో కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ కొత్తగూడెం ఏరియాలో నిర్వహించుటకు నిర్ణయించడమైనది. అందులో భాగంగా గురువారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ కాలనీలో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్ లో కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ కోసం ప్లే గ్రౌండ్ ను, క్రీడాకారుల కొరకు ఏర్పాటు చేసిన వసతి గృహాలను సంబంధిత అధికారులు డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, డిజిఎం(ఈ ఎం) ఏరియా వర్క్ షాప్ జె. క్రిస్టఫర్, డివై ఎస్ఈ (సివిల్) కే. రాజా రామ రావు, ఇతర అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణకు ప్లే గ్రౌండ్ లెవలింగ్, కబడ్డీ కోర్ట్స్, స్టేజ్ ప్రిపరేషన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మన కొత్తగూడెం ఏరియా నందు నిర్వహిస్తున్న కబడ్డీ టోర్నమెంట్ 28 నుండి 30 వరకు నిర్వహించడం జరుగుతుందని, అందుకు కావలసిన పనులను ఏమాత్రం నిర్లక్ష్యము, జాప్యం లేకుండా ప్రత్యేక చొరవతో, వివిధ కమిటీలుగా ఏర్పడి కంపెనీ లెవెల్ లో



నిర్వహిస్తున్న ఈ కబడ్డీ పోటీలను ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించి మరల మన కొత్తగూడెం ఏరియాలో కోల్ ఇండియా లెవెల్ క్రీడా పోటీలను నిర్వహించుటకు అనుమతులు పొందేలా ఈ క్రీడలను నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె. గట్టయ్య, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, డిజిఎం(ఈ ఎం) ఏరియా వర్క్ షాప్ జె. క్రిస్టఫర్, డివై ఎస్ఈ (సివిల్) కే. రాజా రామ రావు, డివై ఎస్ఈ (ఈ ఎం) టి. అనిల్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ బి. భీముడు, స్పోర్ట్స్ జనరల్ కెప్టెన్ బి. వెంకటేశ్వర్లు, స్పోర్ట్స్ ఆర్గనైజర్స్ సిహెచ్ సాగర్, మహేష్ ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్

**కొత్తగూడెం, నవంబర్ 20 ప్రభాతవార్త:**

జిల్లాలోని అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, కొత్తగూడెం మండలాల్లోని మీసేవ కేంద్రాల్లో ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతను పరిశీలించేందుకు గురువారం ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు, తెలంగాణ గ్రీవెన్స్ అండ్ ట్రాన్సాక్షన్ సిస్టమ్ జిల్లా మేనేజర్ కృష్ణమూర్తి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మీసేవ కేంద్రాల నిర్వహణ, శుభ్రత, సాంకేతిక వసతులు, సిబ్బంది ప్రవర్తన, సేవల వేగం వంటి అంశాలను వారు సమగ్రంగా పరిశీలించారు. కేంద్రాలకు వచ్చే ప్రజలు సమర్పిస్తున్న దరఖాస్తులు ముఖ్యంగా ఆదాయ ధ్రువపత్రాలు, మొలిక వృత్తి ధ్రువపత్రాలు, రేషన్ కార్డులు, జనన/మరణ ధ్రువపత్రాలు, వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించిన దరఖాస్తులు వాటి ప్రాసెసింగ్ స్థితిని కూడా వివరంగా పరిశీలించారు. మీసేవ ఆపరేటర్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రామాణిక రుసుముల ప్రకారమే ఫీజులు వసూలు చేయాలని అధికారులు స్పష్టం చేశారు. సూచిక బోర్డులు, సేవల జాబితా, సేవలకు సంబంధించిన రుసుముల వివరాలు కేంద్రంలో స్పష్టంగా ప్రదర్శించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అధిక రుసుములు వసూలు చేయరాదని, అలా జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలను ఎట్టి విధంగానూ మోసగించకూడదనీ, పారదర్శకతతో సేవలు అందించాలనీ, ప్రతి వినియోగదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.





## ఎన్‌సీసీ థర్డ్ ఆఫీసర్‌గా రాజమోహన్...

**అభినందించిన ఆర్ఎల్‌సీ అరుణ కుమారి**

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 20 ప్రభాతవార్త:**

తెలంగాణా మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ (బాయ్స్), నవ భారత్ కొత్తగూడెంలో గణితశాస్త్ర ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న కె. రాజమోహన్ 11(టీ) బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎస్. కె. భద్రా, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ నవీన్ యాదవ్ చేతుల మీదుగా ఎన్‌సీసీ థర్డ్ ఆఫీసర్‌గా కమిషన్ పొందారు. ఈ నియామకం పాఠశాలలో సంతోషాన్ని నింపింది. పాఠశాల ఎన్‌సీసీ యూనిట్ అభివృద్ధికి, కేడెట్లలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు శ్రీ రాజమోహన్ గారు చేస్తున్న కృషిని ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రశంసించారు. టీఎంఆర్ఈఐఎస్ ఖమ్మం (పూర్వ ఖమ్మం జిల్లా) ప్రాంతీయ స్థాయి సమన్వయకర్త ఆర్ఎల్సి ఎం. జె. అరుణ కుమారి టీఎంఆర్ఎస్ కొత్తగూడెం బాయ్స్ స్కూల్‌ను సందర్శించారు. నూతనంగా కమిషన్ పొందిన ఎన్సీసీ థర్డ్ ఆఫీసర్ రాజమోహన్ ను ఆమె అభినందిస్తూ, పాఠశాల ఎన్సీసీ యూనిట్‌కు ఇది గర్వకారణమని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఎన్‌సీసీ క్యాంపుల్లో ప్రతిభ కనబరచిన కేడెట్లకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భనను పురస్కరించుకుని పాఠశాల ప్రాంగణంలో ఒక మొక్క నాటారు.






**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు...

**విజేతలకు బహుమతులు అందజేసిన డీఎస్పీ**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 20 ప్రభాతవార్త:**



జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం నందు 58 జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గురువారం ముగింపు కార్యక్రమం జరిగినది. ఈ ముగింపు కార్యక్రమానికి వివిధ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధాన ఉత్సవం జరిగినది ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు కార్యక్రమ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, టి పి సి సి కార్యదర్శి నాగ సీతారాములు, కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు తోట దేవి ప్రసన్న గ్రంథాలయ కార్యదర్శి కే. కరుణ కుమారి పాల్గొన్నారు. గత వారం రోజులు జరిగిన వివిధ కార్యక్రమంలో వివిధ పాఠశాలలు పాల్గొని బహుమతులు పొందారు బహుమతులు పొందిన చిన్నారులను ఉద్దేశించి డిఎస్పీ మాట్లాడుతూ... మీరు శ్రద్ధగా చదివి మంచి పేరు తెచ్చుకోండి తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు సమాజానికి ఆదర్శంగా నిలవండి ఈ పోటీలలో పాల్గొని మీలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి మాత్రమే గ్రంథాలయాలలో పోటీలలో పాల్గొన్న ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ఆశీర్వాదాలు తెలియజేశారు. గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని, చిన్నతనం నుంచి పుస్తక పాఠనా అలవాటు చేసుకోవాలని ఇలా అలవాటు చేసుకున్న వారు తప్పనిసరిగా ఒక ఉన్నత స్థానంలో ఉంటారని అందుకు కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇంచార్జ్ ఎం నవీన్ కుమార్, గ్రంథపాలకురాలు మృదుల, మధుబాబు, వంశీకృష్ణ , వాణి, రుక్మిణి, గీత, గ్రంథాలయ సిబ్బంది కాంగ్రెస్ యువజన నాయకుడు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కోల్ ఇండియాలో ఏరియా క్రీడాకారుల ప్రతిభ...

**రుద్రంపూర్, నవంబర్ 20 ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియా క్రీడాకారులు పి.పవన్ కుమార్, ఎం.రామకృష్ణలు నాగపూర్ లో జరిగిన కోల్ ఇండియా స్థాయి బాడీ బిల్డింగ్ , వెయిట్ లిఫ్టింగ్, పోటీలలో గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. ఈ సందర్భంగా సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఐఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ విచ్చేశారు. కో ఆర్డినేటర్ భీముడు ఆధ్వర్యం లో సిఐఎల్ లో స్వర్ణ పతకం సాధించిన వారికి సన్మానించడం జరిగింది. ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ... కోల్ ఇండియాలో గోల్డ్ మెడల్ సాధించి కంపెనీ కి మంచి పేరును తీసుకొచ్చేందుకు పవన్, రామకృష్ణ కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ భీముడు, మరియు నాయకులు పోషం శ్రీనివాస్, సాగర్, గోపి కుమార్, జయరాజు, చిలక రాజయ్య, గౌస్,భరత్, శ్రీనివాస్ రెడ్డి, మహేష్, నాగ మోహన్, దాసి రవీంద్ర, యాకుబ్, దేగల నాగేశ్వరరావు, జనార్ధన్, కీర్తి కుమార్, జయరాజు, సాంబశివరావు, రాజేశ్వరరావు, కీధరపు సత్యనారాయణ, అశోక్, వెంకటేశ్వర్లు, అనుకరాజు, అంకుస్ , కిషోర్, కిరణ్, వెంకట్రావు, సురేష్ , తదితరులు పాల్గొన్నారు.



# కార్తీక బహుళ అమావాస్య సందర్భంగా వివిధ గోశాలలకు దాణా వితరణ కార్యక్రమం

**ఖమ్మం కల్చరల్ నవంబర్ 20 ప్రభాతవార్త:**

కార్తీక బహుళ అమావాస్య తిథిని పురస్కరించుకొని ఈరోజున శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో నగర పెద్దలు, రుక్మిణి సిల్క్స్ యాజమాన్యం, స్థానిక దాల్ మిల్ యజమానులు, గ్రేయిన్ మార్కెట్ వ్యాపారులు, మిత్రులు, సేవా సమితి సభ్యులు తదితర గోభక్తుల ద్వారా సేకరించిన సుమారు రూ.64,000=00ల విరాళములచే గొల్లగూడెం లోని ఓం శ్రీకృష్ణ గోశాల వారికీ రూ.47,000/, టేకులపల్లి లోని శ్రీ వెంకటేశ్వర గోశాల వారికీ రూ 15000/, శ్రీ గుంటి మల్లేశ్వర స్వామి గోశాలకు రూ.2,000/ విలువ గల బెల్లంబాక్స్ లు, తవుడు, మినప, పెసర, కంది, బొబ్బర చున్నీ, వరిపేలాలు, తదితరములకు సంభందించిన గో దాణాను ఆయా గోశాలల భాద్యులకు దాతల పక్షనా వితరణ చేయడమైనది. ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్తో పాటు సభ్యులు మరియు గోభక్తులు, మహిళా భక్తులు తదితరులతో పాటు ఆయా గోశాలల భాద్యులు శ్రీ ఓం నారాయణ గారు, కేసా హనుమంతరావు, శ్రీమాన్ ఆరుట్ల



శ్రీనివాసాచార్యులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా విశేషమైన ఈ రోజున గో దాణా కు సహకరించిన పెద్దలకు, దాతలందరకు, గోభక్తులకు ఆయా గోశాలల వారు ధన్యవాదములు తెలుపుతూ, శ్రీస్వామి వారి మరియు ముక్కోటి దేవతల నిలయమైన నడిచే ప్రత్యక్ష దైవం శ్రీ గోమాతల అనుగ్రహం కలగాలని ఆశిస్సులు అందించినారు.




# సర్వజ్ఞలో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం

**- ప్రతిజ్ఞ చేసిన సర్వజ్ఞ విద్యార్థులు**

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 20, ప్రభాతవార్త :** అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవంను పురస్కరించుకుని సర్వజ్ఞ పాఠశాలలో నాలుగు రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. బాలల హక్కుల పరిరక్షణ, వాటిపై అవగాహన కల్పించడంలో భాగంగా, ప్రభుత్వం నిర్దేశించిన 4 రోజుల కార్యక్రమాలను పాఠశాల యాజమాన్యం విజయవంతంగా అమలు చేసింది. కుల, మత, లింగ, వైకల్య భేదం లేకుండా బాలల హక్కులను పరిరక్షి ంచాలి ప్రతి విద్యార్థి యొక్క హక్కులను పరిరక్షి ంచాలనే ప్రభుత్వ ఆదేశాలను సర్వజ్ఞ పాఠశాల నిబద్ధతతో నెరవేర్చింది. సర్వజ్ఞ పాఠశాల డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్ర కుమార్



ఆధ్వర్యంలో విద్యార్థులందరూ బాలల హక్కుల ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం

**ఖమ్మం కల్చరల్ నవంబర్ 20 ప్రభాతవార్త :**



చంద్రమోళీశ్వర ప్రసన్న ఆంజనేయ దేవాలయంలో 300 మంది అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదంను బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మసనం శివరామకృష్ణ దంపతులు ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి పాల్గొని శివరామకృష్ణతో మరియు బీసీ నాయకులతో కలిసి అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదాలు వడ్డించారు . ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి తనికెళ్ళ శివాలయంలో ప్రతి కార్తీక మాసంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదాలు ఏర్పాటులు నిర్వహిస్తున్నామని తెలిపారు . అలాగే వివిధ ప్రాంతంలో వివిధ సందర్భాలలో కూడా అన్నదానాలను మరో అయిదు సంవత్సరాలు మొత్తం 10సంవత్సరాలు నుండి నిర్వహిస్తున్నామని అన్నారు . ఇటువంటి కార్యక్రమాలు చేయడంలో మాకు ఎంత సంతృప్తిని కలిగిస్తుందని పేర్కొన్నారు . మోడేపల్లి కృష్ణమాచారి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు చేయటం ఎంతో మంచి శుభపరిణామం అని వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని ఆయురారోగ్యాలతో , సుఖ సంతోషాలతో వారి జీవితంలో వెలుగులు నింపాలని కోరారు . ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం పట్టణ అధ్యక్షులు గద్దె వెంకటరామయ్య , ప్రధాన కార్యదర్శి అమృతపు మల్లికార్జున్ , పద్మశాలి సంఘం ఉద్యోగ విభాగం దుస్స సత్యనారాయణ , కమ్మర్తపు నాగేశ్వరరావు , పిల్లల మరి కొండలరావు , యూత్ విభాగం పులిపాటి సంపత్ , చందా వీరభద్రం , డాక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు . ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మసనం శివరామకృష్ణ దంపతులను గురు స్వామి గురుస్వామి చింత నిప్పు శ్రీనివాస్ , పెద్దమల్ల శ్రీనివాసు , లేడ బోయిన వెంకటేశ్వర్లు లు శాలువాతో సత్కరించి అభినందించారు .

# త్రివేణి విద్యార్థికి ఇంటర్నేషనల్ డాన్స్ మ్యూజిక్ ఫెస్ట్ లో సన్మానం

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 20, ప్రభాతవార్త:**



నృత్యమాల నాట్య కళా వెల్ఫేర్ సొసైటీ సిరి ఆర్ట్స్ అకాడమీ వారు సంయుక్తంగా నిర్వహించన ఇంటర్నేషనల్ డాన్స్ , మ్యూజిక్ ఫెస్ట్ 25 లో ఖమ్మం త్రివేణి పాఠశాల 8వ తరగతికి చెందిన లక్షీ ్మ తేజస్విని కి సంగీత కిరణం అవార్డు సాధించింది. కార్యక్రమం అనంతరం రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో లక్షీ ్మ తేజస్విని ఘనంగా సన్మానించారుఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి , లక్షీ ్మ తేజస్విని ని అభినందించారు. ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. త్రివేణి విద్యార్థులు అన్ని




రంగాల్లో ప్రతిభ చూపటానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని, ఆ మార్గంలోనే విద్య ప్రణాళిక రచించబడిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ , పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ,

# పిల్లల్లో పుస్తక పఠనం ఆసక్తి నెలకొల్పాలి: డిపిఆర్ఓ గౌస్

**- గ్రంథాలయ వారోత్సవాల ముగింపు**

**కార్యక్రమంలో పాల్గొన్న డిపిఆర్ఓ**

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 20, ప్రభాతవార్త:**



పిల్లల్లో పుస్తక పఠనం ఆసక్తి నెలకొల్పాలని డిపిఆర్ఓ ఎం.ఏ. గౌస్ అన్నారు. డిపిఆర్ఓ జిల్లా కేంద్ర గ్రంధాలయంలో గురువారం జరిగిన గ్రంధాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిపిఆర్ఓ ఎం.ఏ. గౌస్ మాట్లాడుతూ పుస్తకాలు చదవడం వల్ల మన వ్యక్తిత్వం పెరుగుతుందని అన్నారు. చిన్నతనం నుంచే పిల్లల్లో పుస్తక పఠనం అలవాటు పెంచాలని అన్నారు. పుస్తకాలు జ్ఞాన ధనాగారాలని, పుస్తకాలు లభించే గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రంథాలయంలో ఉద్యోగార్థులకు అవసరమైన అన్ని పుస్తకాలు ఏర్పాటు చేశామని, అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ, లక్ష ్య సాధన దిశగా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. పుస్తకాలు మనసుకు దివిటిలని, భవిష్యత్ తరాలు జ్ఞానం వైపు నడవాలంటే ప్రతి



గ్రామంలో, ప్రతి పట్టణంలో గ్రంథాలయాలు చైతన్య కేంద్రాలుగా నిలవాలని డిపిఆర్వో తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతుల ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కటుకోజ్వల రమేష్ రచించిన మరో గ్రంథాలయ ఉద్యమం కవితను డిపిఆర్వో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె. కరుణ కుమారి, గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కెవిఎస్ఎల్ఎన్. రాజు, కార్యదర్శి ఎం.డి. ఇమామ్, ఉద్యోగులు జె. భాస్కర్, సిహెచ్. శ్రీనివాస్, వి. అఖిల్, ఎం. రోహిత్, ఎస్. లలిత కుమారి, కె. విజయకుమారి, బి. నాగలక్షి ్మ, ఎం. సుమలత, కె. రవిబాబు, బి. బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయులు అమ్మని పరామర్శించిన శెట్టి

**ఖమ్మం అర్బన్, నవంబర్20(ప్రభాతవార్త):**



తొలి తరం ఉద్యమ కారులు కీర్తి శేషులు వనిగళ్ళ నరసింహారావు సతీమణి సరస్వతి ని పరామర్శించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు పరామర్శించారు. గురువారం స్థానిక టి ఆర్ ఆర్ హాస్పిటల్ నందు కాలు సర్జరీ చేపించుకొని విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ పాత్రికేయులు తెలంగాణ విఠల్ అమ్మని పరామర్శించి ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాక్షి ంచారు.. ఈ కార్యక్రమంలో శెట్టి రంగారావు మరియు దేవిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు

## నవంబర్ 30 వరకు జనగణన 2027 ప్రీ-టెస్ట్

**- మండలంలో ఏడు గ్రామాలలో సర్వే**

**- ఆపరేషన్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్ డైరెక్టర్ భారతి హోలికేరి(ఐఏఎస్)**

**పినపాక, ప్రభాతవార్త, నవంబర్ 20:**

ప్రీ టెస్ట్ జనగణన ఇంటింటి గణన కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని తెలంగాడైరెక్టరేట్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్ భారతి హోలికేరి అన్నారు.మండల పరిధిలోని తోగూడెం గ్రామంలో జరుగుతున్న జనగణన ప్రీ టెస్ట్ సర్వేను డిప్యూటీ డైరెక్టర్ సుబ్బరాజు తో కలిసి గురువారం పరిశీలించారు.స్వయంగా ఇంటింటికి తిరుగుతూ ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించి ఆన్లైన్ వివరాల నమోదును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ శిక్షణ పొందిన ఎన్యూరేటర్లు డిజిటల్ లేఅవుట్ యాప్ లో ఇండ్లకు జియోట్యాగింగ్ చేశారన్నారు.నవంబర్ 10 నుంచి హౌస్ లిస్టింగ్ యాప్ లో వివరాలు సేకరిస్తున్నారు.ఇంటి యజమని పేరు,ఇంట్లో ఎంత మంది ఉంటున్నారు,రైస్ తింటారా,లేదంటే గోధుమలు,జొన్నలతో చేసిన రొట్టెలు తింటారా,ఉండేది పెంకుటిల్లా,కాంక్రీట్ స్లాబా , ఇటుకలతో కట్టిన గోడలా , మట్టి గోడలా,టాయిలెట్ ఉందా,ఉంటే దానికి పైకప్పు ఉందా,డ్రైనేజీ సౌకర్యం ఉందా ,ఇంట్లో టీవీ ఉందా, ఉంటే డీటీహెచ్ కనెక్షన్ ఉందా,టూవీలర్,కారు ఉన్నాయా? వంటి వివరాలు అడుగుతూ



వెంటనే యాప్లో నమోదు చేస్తున్నారన్నారు. ఈ ప్రీటెస్ట్ లో మండల పరిధిలోని జానంపేట, సింగిరెడ్డిపల్లి,ఏల్చిరెడ్డి పల్లి, అల్లంపల్లి,గడ్డంపల్లి, పినపాక,ఏడుళ్ళ బయ్యారం గ్రామాలు ఎంపికయ్యాయని తెలిపారు.సర్వే పూర్తిగా డిజిటల్ పద్ధతిలో యాప్ తో నిర్వహిస్తారని ఇందుకు ఎంపికైన 7 రెవెన్యూ గ్రామాలను 57 బ్లాకులుగా విభజించి,41 మంది ఎన్యూమరేటర్లు,ఏడుగురు సూపర్వైజర్లను నియమించినట్లు తెలిపారు. సర్వేను కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రిన్సిపాల్ సెన్సస్ ఆఫీసర్ గా,చార్జ్ ఆఫీసర్ గాతహశీల్దార్ గోపాలకృష్ణ పర్వేక్షి స్తారని తెలిపారు. సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. 2027లో నిర్వహించే పూర్తిస్థాయి సర్వేకు ఇది ప్రీ మోడల్ అని తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ సెన్సెస్ ఆపరేషన్ ఆర్ శేఖర్,డిప్యూటీ డైరెక్టర్ సుబ్బరాజు, సెన్సెస్ ఆఫీసర్లు సతీష్,హిమవర్ష, హరిత,వినయ్,తిరుపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఈనెల 27న టియుసిఐ జిల్లా క్లాసులు

**- టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్ రెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 20:**



ఈనెల 27న కొత్తగూడెంలోని ఉర్దూగర్ లో జరిగే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టీయుసిఐ) జిల్లా స్థాయి క్లాసులను జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టీయుసిఐ) జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి కార్మికులను కోరారు. ఆయన గురువారం మణుగూరు లోని స్థానిక టియుసిఐ కార్యాలయంలో జరిగిన టియుసిఐ మణుగూరు ఏరియా కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్మికుల శ్రమకు గుర్తింపు లేకపోగా అడుగడుగునా అవమానాలే అన్నారు. శ్రమకు తగ్గ ఫలితం అటుంచి,కనీస వేతనాలు కూడా అమలు చేయడం లేదన్నారు. ముఖ్యంగా కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం ఈ దేశ సంపదను, కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్నది అన్నారు. దానిలో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చింది అన్నారు. 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి, 12 గంటల పని విధానాన్ని తీసుకువచ్చి కార్మికుల చేత వెట్టిచాకిరి చేయించాలని ప్రయత్నం చేస్తుందన్నారు. ఇప్పటికే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వ వైఖరిని అవలంబిస్తుందన్నారు. దానిలో భాగంగానే జీవో నెంబర్ 282 ను తీసుకువచ్చిందన్నారు. కార్మికుల శ్రేయస్సును పట్టించుకోవడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాల్సిన బాధ్యత ప్రధానంగా కార్మిక వర్గం పైనే ఉందన్నారు. అందులో భాగంగానే కార్మికులకు ఉన్న హక్కులు, చట్టాల గురించి, పాలకవర్గాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పట్ల కార్మిక వర్గానికి అవగాహన కల్పించడం కోసం ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (గిగిది।) ఆధ్వర్యంలో జిల్లా స్థాయి శిక్షణ తరగతులను నిర్వహిస్తుందన్నారు. ఈ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. ఈ సమావేశంలో టియుసిఐ మణుగూరు ఏరియా కార్యదర్శి బి.మల్సూర్, నాయకులు మిట్టపల్లి. రాజేందర్, బత్తుల. వెంకటేశ్వర్లు, వి.జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభివృద్దే ధ్యేయం

**- ప్రభుత్వ పథకాలు ఉపయోగించుకోవాలి**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 20:**



అన్ని వర్గాల అభివృద్దే ధ్యేయంగా ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు వెళుతుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలం ముత్యాలమ్మ నగర్ లో 20 లక్షల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ కార్యాలయానికి భూమి పూజ నిర్వహించి మాట్లాడారు. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష ్యం అని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. నూతన గ్రామపంచాయతీ భవనాలు గ్రామ పరిపాలన మరింత సులభతరం చేసి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడానికి దోహదపడుతుందన్నారు. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేష్ , ఎంపీడీవో



శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వర్లు, డీ ఈ వాస్య నాయక్, విద్యుత్ శాఖ ఏడీఈ ఉమా రావు, పీఆర్ ఏ ఈ వంశీ, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి , మండల మహిళా అధ్యక్షురాలు సౌజన్య, ఐఎన్ టీ యూ సీ మణుగూరు బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణంరాజు ,శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు , మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా , 14 టైర్ టిప్పర్ యూనియన్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, మండలం ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**- రోడ్లు ప్రారంభోత్సవం...**

మణుగూరు మండలం కూనవరం గ్రామ పంచాయతీ లోని వై ఎస్ ఆర్ నగర్ నందు 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గురువారం ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందిస్తున్నటువంటి పథకాలను సద్వినియోగ పంచుకోవాలి అని సందర్భంగా తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికై ఎన్ని నిధులు అయినా మంజూరు చేయిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండలం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,

## కదం తొక్కిన గిరిజనం

**- హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు**

**- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 20:**

జీవించే హక్కును ప్రభుత్వాలు కాల రాస్తున్నాయని, వలస ఆదివాసి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించే వరకు సమరశీల పోరాటాలు ఆగవని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు.ఆయన గురువారం మణుగూరులో పోడు, సాగు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపాలని, ఎస్ టి కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని, వలస ఆదివాసి గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ వలస ఆదివాసి గిరిజనలు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసి గిరిజనుల ఓట్లతో గెలుస్తున్నారు తప్ప మౌలిక సదుపాయాలు కల్పించడం లేదన్నారు. ఇప్పటికే సీ పీ ఎం ఆధ్వర్యంలో అనేక పోరాటం నిర్వహించి రేషన్ , ఆధార్ కార్డులు ఓటు హక్కును సాధించిపెట్టినట్లు, దుర్భర జీవితం గడుపుతున్న వలస ఆదివాసులకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. మణుగూరు మండలంలో రేగుల గండి, ఎన్నిక సర్వయ్య గుంపు, బుడుగుల ఇప్పల గుంపు, ఎస్టి కాలనీ, పెద్దపెల్లి గ్రామాలలో పోడు సాగు చేసుకుంటున్నా వలస ఆదివాసులపై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాలు రోజురోజుకు పెరుగుతున్నాయని అన్నారు. వరి పంటపై గడ్డి మందు స్ప్రే చేయడం వలన నోటికాడి కూడు లాక్కోవడం, జీవించే హక్కును ప్రభుత్వాలు లేకుండా చేయడమేనని అన్నారు. బుడుగుల గ్రామంలో ఫారెస్ట్



అధికారులు పత్తి పంటను పీకేసారని తెలిపారు. వలస ఆదివాసుల గ్రామాల్లో అంతర్గత రహదారులు, విద్యుత్ సౌకర్యాలు లేక ప్రజల అవస్థలు పడుతున్నారన్నారు. వలస ఆదివాసి గ్రామాలలో అంగన్వాడి పాఠశాలలు కూడా లేవన్నారు. వారు జీవించే గ్రామాల నుండి సరైన రహదారులు లేక ఆపత్కాలంలో ఆసుపత్రికి చేరాలంటే నరక యాతన అనుభవిస్తున్నారని తెలిపారు తొలుత వలస ఆదివాసి మహిళలు చంకలో పాలు తాగే చంటి బిడ్డలతో తల్లుల తో పాటు డోలు కొమ్ములతో , గజ్జల ఆట,పాటలతో గిరిజన సాంప్రదాయాలు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించి మణుగూరు తాసిల్దార్ కార్యాలయం ముందు గిరిజనులు తమ సంస్కృతి సాంప్రదాయాలతో నృత్యాలు చేస్తూ నిరసన తెలియజేసి తాసిల్దార్ అద్దంకి నరేష్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు పిట్టల నాగమణి ,బొల్లం రాజు ,సిఐటియు మండల కన్వీనర్ కొడిశాల రాములు, గిరిజన సంఘం నాయకులు పాయ నరసింహారావు, కొండ్రు గౌరీ, గుండి భీమయ్య, కుంజా రాజు, కారం భీమయ్య, గుంజ రాజా, బందారు సారిక, సంతోష్, నందయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## హుండీ లెక్కింపు

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 20 :**



మణుగూరు గ్రామం లోని శ్రీ నీలకంటేశ్వర స్వామి దేవస్థానంలో దేవాదాయ ధర్మాదాయ శాఖవారి ఆధ్వర్యంలో ఈ నెల 19న హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించి నట్లు ఆలయం కార్యనిర్వాహణ అధికారి శేషయ్య గురువారం తెలిపారు. ఈ కార్తీక మాసం సందర్భంగా స్వామివారికి భక్తులు కానుకల రూపంలో చెల్లించుకున్న కానుకలను లెక్కించగా నోట్ల రూపంలో రూ 1,34,930, కాయిన్స్ రూపంలో రూ.21,392, మొత్తం రూ 1,56,322/ లు ఆదాయం సమకూరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కొత్తగూడెం డివిజన్ పరిశీలకులు పి .బెల్ సింగ్, దేవస్థానం చైర్మన్ కూచిపూడి వెంకటేశ్వరరావు కమిటీ సభ్యులు, భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇల్లందులో ఉర్సు ఉత్సవాలు

**- ఆధ్యాత్మిక చింతనతో 23వ ఉర్సు వేడుకలు**

**- భక్తజనంతో పట్టణంలో నిషానీల ఊరేగింపు**

**- ఉర్సు జులూస్‌లో ఆకట్టుకున్న కొమ్ము నృత్యాలు, శాస్త్రీయ డప్పు వాయిద్యాలు**

ఇల్లందు, నవంబర్ 20, ప్రభాతవార్త:



భిన్నత్వంలో ఏకత్వంగా ఇల్లందు హజరత్ నాగుల్ మీరా మోలా చాన్ 23వ ఉర్సు వేడుకలు మతసామరస్యాన్ని పరిమళింప చేస్తున్నాయి.. కుల మతాలకు అతీతంగా ఉర్సు వేడుకల్లో భక్తజనం పరవశించిపోతుంది.. గత 23 ఏళ్లగా ఇల్లందు సత్యనారాయణపురం అటవీ ప్రాంతంలో వెలసిన హజరత్ నాగుల్ మీరా మోలా చాన్ దర్గా లో గందోత్స వం గుబ్బాలిస్తుంది. ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి అనంతరం వచ్చే అమావాస్యనాడు ఈ ఉర్సు వేడుకలను ఎంతో వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. రెండు రోజులపాటు ఎంతో భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా కులమతాలకు అతీతంగా ఈ ఉర్సు వేడుకల్లో భక్తులు పాల్గొంటున్నారు. ఉమ్మడి జిల్లాతో పాటు రాష్ట్రంలోని నలుమూలల నుంచి ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు వేడుకల్లో పాల్గొనడం చెప్పుకోదగ్గ విషయం. బుధవారం సాయంత్రం చాదర్ కార్యక్రమంతో ప్రారంభమైన ఉరుసు వేడుకలు గురువారం పట్టణంలోని నెంబర్ టు బస్తీలోని హజరత్ నాగుల్ మీరా దర్గా నుంచి నిషానీల ను ప్రత్యేకంగా అలంకరించిన గుర్రపు బగ్గీలు ఇతర వాహనాలలో పట్టణ పురవీధుల నుంచి ఊరేగింపుగా సత్యనారాయణపురం దర్గాకు తరలించారు. ఈ జులూస్ లో శాంతికి ప్రతిరూపంగా భక్తులందరూ తెల్లని వస్త్రాలను ధరించడం ఆనవాయితీగా వస్తుంది. నిషా నీల ఊరేగింపులో భాగంగా భక్తులు పవిత్ర జలాలను పోస్తూ స్వాగతం పలుకుతున్నారు. హజరత్ నాగుల్ మీరా ఉర్సు వేడుకల్లో పాల్గొని పూజలు నిర్వహిస్తే తమ కోరికలు నెరవేరుతాయి అంటూ వేడుకల్లో పాల్గొన్న భక్తులు తమ అనుభవాలను గుర్తు చేసుకుంటున్నారు. వేడుకల్లో అయ్యప్ప మాలదారులు సైతం పాల్గొనడం విశేషం. ఉర్సు వేడుకల సందర్భంగా సత్యనారాయణపురం అటవీ ప్రాంతం సుమనోహరంగా, శోభాయమానంగా పరిడవిల్లుతుంది.



**- ప్రత్యేక ఆకర్షణగా కొమ్ము నృత్యాలు, డప్పు వాయిద్యాలు:**

హజరత్ నాగుల్ మీరా ఉర్సు వేడుకల్లో భాగంగా నిషానీల ఊరేగింపులో కొమ్ము నృత్యాలు, డప్పు వాయిద్యాలు, గుర్రపు విన్యాసాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. అంతేకాక ప్రత్యేకమైన డప్పు వాయిద్యాలతో పట్టణంలోని పురవీధులని ఆధ్యాత్మిక చింతన అలుముకుంది. నిషా నీలను దర్శించుకునేందుకు పట్టణంలోని ప్రజలు ప్రధాన రహదారులకు ఇరువైపులా నిలబడి భక్తిశ్రద్ధలతో దర్శించుకుంటున్నారు. నెంబర్ 2 బస్తీ నుంచి పాత బస్టాండ్ మీదుగా జగదాంబ సెంటర్, ఆమ్ బజార్, కొత్త బస్టాండ్ ద్వారా సత్యనారాయణపురం లోని దర్గాకు నిషానీల చేరికతో జులూస్ ముగుస్తుంది. అనంతరం భక్తులకు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఊరేగింపులో ఎలాంటి అవాంతరాలు జరగకుండా పోలీస్ శాఖ వారు భారీగా బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కీర్తిచంద్రిక రెడ్డి, మడత వెంకట్ గౌడ్, దిండిగల రాజేందర్, ముస్లిం మత పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ప్రత్యేక ఆకర్షణగా కొమ్ము నృత్యాలు, డప్పు వాయిద్యాలు: హజరత్ నాగుల్ మీరా ఉర్సు వేడుకల్లో భాగంగా నిషానీల ఊరేగింపులో కొమ్ము నృత్యాలు, డప్పు వాయిద్యాలు, గుర్రపు విన్యాసాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. అంతేకాక ప్రత్యేకమైన డప్పు వాయిద్యాలతో పట్టణంలోని పురవీధులని ఆధ్యాత్మిక చింతన అలుముకుంది. నిషా నీలను దర్శించుకునేందుకు పట్టణంలోని ప్రజలు ప్రధాన రహదారులకు ఇరువైపులా నిలబడి భక్తిశ్రద్ధలతో దర్శించుకుంటున్నారు. నెంబర్ 2 బస్తీ నుంచి పాత బస్టాండ్ మీదుగా జగదాంబ సెంటర్, ఆమ్ బజార్, కొత్త బస్టాండ్ ద్వారా సత్యనారాయణపురం లోని దర్గాకు నిషానీల చేరికతో జులూస్ ముగుస్తుంది. అనంతరం భక్తులకు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఊరేగింపులో ఎలాంటి అవాంతరాలు జరగకుండా పోలీస్ శాఖ వారు భారీగా బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కీర్తిచంద్రిక రెడ్డి, మడత వెంకట్ గౌడ్, దిండిగల రాజేందర్, ముస్లిం మత పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## టియుసిఐ, జిల్లా రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాలు విడుదల

ఇల్లందు అర్బన్, నవంబర్ 20, ప్రభాతవార్త:



ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు ఈనెల 27న ఉర్దూగర్ కొత్తగూడెంలో జయప్రదం చేయాలని ఈరోజు ఇల్లందు మున్సిపాలిటీ వాటర్ సప్లై విభాగంలో శిక్షణ తరగతుల కోసం ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. జిల్లా కార్యదర్శి వేముల గురునాథం అధ్యక్షత జరిగిన జనరల్ బాడీ సమావేశంలో, జిల్లా ఏరియా కార్యదర్శులు షేక్ యాకుబ్ షావలి, మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ ఈ దేశానికి సంపద సృష్టించి పెడుతున్న కార్మికుల శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకపోగా కనీస వేతనాలు కూడా అమలు చేయడం లేదు ముఖ్యంగా కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం ఈ దేశ సంపదను కార్మికుల సమను కారుచౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్నది అన్నారు దానిలో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలలో ప్రవేటు ఫలం చేస్తున్నదని కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి కార్మిక వ్యతిరేక 4లేబర్ కోడ్స్ తెచ్చి కార్మికుల మెడ మీద కత్తి పెట్టి చస్తావా చేస్తావా అని కార్మికులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుందన్నారు. రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం దీనికి అనుగుణంగానే జీవో నెంబర్ 212 కార్మిక శాఖ ద్వారా తెచ్చి 10 గంటల పని చేయించాలనేటువంటి ఉత్సాహం, కుట్రతో ఉందని దుయపట్టారు. ఈ తరుణంలో కార్మికులకు చట్టాల మీద అవగాహన కల్పించేందుకు రాజకీయ శిక్షణ తరగతులు కొత్తగూడెంలో జరుగుతున్నాయని ఈ తరగతులను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు దుర్గ మహేష్ కేశ బోయిన సదా గుడివాడ రాజేష్ బాలాజీ నందు వెంకటేష్ నీరజ్ తోకల రవి, రాకేష్ రాజు సీనియర్ కార్మికులు సంజీవ్ రాకం రవి తదితరులు పాల్గొన్నారు.

## కంపెనీ స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించిన: జిఎం

ఇల్లందు అర్బన్, నవంబర్ 20, ప్రభాతవార్త :

వర్క్ పీపుల్ స్పోర్ట్స్ , గేమ్స్ అసోసియేషన్, ఇల్లందు ఏరియా వారి ఆధ్వర్యంలో స్థానిక వై.సి.ఓ.ఏ క్లబ్ వేదికగా సింగరేణి 11 ఏరియాల నుండి ఎంపికైన 6 జట్ల మధ్య నిర్వహించే 202526 సంవత్సర కంపెనీ స్థాయి వాలీబాల్ పోటీలను గురువారం ఏరియా జిఎం కృష్ణయ్య ప్రారంభించారు. డీజీఎం(పర్సనల్) అజ్మీర తుకారాం అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా జి.యం. వి.కృష్ణయ్య పాల్గొని ఒలంపిక్ జెండాను ఎగరవేసి 6 రీజియన్ నుండి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి లోనే కాకుండా ఉద్యోగుల పని ఒత్తిడిని దృష్టిలో ఉంచుకొని వారికి మానసిక ఉల్లాసం పెంపొందించేందుకు ఏ ఇతర కంపెనీలలో లేని విధంగా సింగరేణి సంస్థ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని, కంపెనీ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని తమ తమ క్రీడలలో సత్తా చాటి కంపెనీ పేరు ప్రతిష్టలు నిలపాలని కొనియాడారు. ఈ కంపెనీ స్థాయి పోటీలలో సింగరేణి వ్యాప్తంగా మొత్తం (6) రీజియన్ లెవల్ లో ఎంపిక అయిన



క్రీడాకారులు పాల్గొనేందుకు వచ్చారు. ఈ క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులు కోల్ ఇండియా లెవెల్ లోజరిగే వాలీబాల్ పోటీలకు పంపుతామని తెలియజేశారు. కోల్ ఇండియా లెవెల్ లో రాణించి సింగరేణి ప్రతిభ చాటాలని తెలిపారు. కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షుడు ఎ.జి శివ ప్రసాద్, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జే.వెంకటేశ్వర్లు, స్పోర్ట్స్ అసిస్టెంట్ సుపెర్వైజర్ జాన్ వెస్లీ, డి.వై.పి.యం. శ్యాం ప్రసాద్, కార్యదర్శి సీనియర్ పర్సనల్ ఆఫీసర్ వి.అజయ్, జనరల్ సెక్రెటరి దాట్ల శ్రీకాంత్, ఆర్గనైజింగ్ కమిటీ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అద్దె వాహన నిర్వాహణకు టెండర్ ఆహ్వానం

ఇల్లందు అర్బన్, నవంబర్ 20, ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో నందు అద్దె వాహన నిర్వహణకు 2 వాహనాల కోసం టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు జీ ఎం కృష్ణయ్య తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను ఆయన గురువారము వెల్లడించారు. ఈ టెండర్ ధరఖాస్తులు 24.11.2025 నుండి 15.12.2025 సాయంత్రం 04.30 వరకు ధరఖాస్తులు స్వీకరించబడును. అదేవిధంగా టెండర్ దరఖాస్తు ఫీజు రూ.590/ ను జీఎం కార్యాలయంలోని ఫైనాన్స్ విభాగం నందు చెల్లించి దరఖాస్తు ఫారం ను పొందగలరు. కావున టెండర్ దరఖాస్తు దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. క్రమ సంఖ్య వాహన రకం వాహనా ఖాళీల సంఖ్య నెలవారీ కీ.మీటర్లు రోజుకు కేటాయించిన వాహన గంటలు కాలపరిమితి కేటాయించిన గనులు విభాగాలు01 2 జూదీ నాన్ ఎ.సి హార్డ్ టాప్ జీపు 01 2000 కీ.మీటర్లు 12 గంటలు 3 సంవత్సరాలు ప్రాజెక్ట్ ఇంజనీర్, కోయగూడెం ఓ.సి 02 2 జూదీ నాన్ ఎ.సి హార్డ్ టాప్ జీపు 01 2000 కీ.మీటర్లు 24 గంటలు 3 సంవత్సరాలు షిఫ్ట్ అధికారులు, కోయగూడెం ఓ.సి మొదటి ప్రాధాన్యత: ఓసి ప్రభావిత నివాసులు, భూ నిర్వాసితులు రెండవ ప్రాధాన్యత: మాజీ కార్మికుల నిరుద్యోగ పిల్లలు, మూడవ ప్రాధాన్యత: ఓసి ప్రభావిత ప్రాంత నిరుద్యోగులు. కావున ధరఖాస్తు దారులు తగిన దృవీకరణ పత్రాలు మరియు ఆధారాలతో సంప్రదించి ధరఖాస్తు చేసుకోనగలరు. వివరాలకు పర్చేజ్ విభాగం, జి.యం కార్యాలయం లో సంప్రదించాలని సూచించారు.

## పురపాలక షాపులలో వ్యాపారం కొనసాగించాలి

ఇల్లందు, నవంబర్ 20, ప్రభాతవార్త: రోడ్డుపై వ్యాపారం చేస్తున్న వ్యాపారులు పురపాలక సంఘం ఏర్పాటు చేసిన షాపులలోనే వ్యాపారం కొనసాగించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు. గురువారం జగదాంబ సెంటర్ నుండి మెయిన్ రోడ్డు వరకు పురపాలక సంఘం అధ్వర్యంలో నిర్మించిన షాపులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డుపై వ్యాపారం చేస్తున్న వారికే షాపులు కేటాయించాలని కోరారు. వ్యాపారం ఇబ్బందులు పడకుండా ఉండాలని షాపులను నిర్మించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మన్ బానోత్ రాంబాబు, హరిహరక్షేత్రం చైర్మన్ గండె సదానందం, మునిసిపల్ కమిషనర్ చింతా శ్రీకాంత్, మాజీ వైస్ ఎంపిపి మండల రాము, నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాస్, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో 26న బైక్ ర్యాలీ

*దమ్మపేట, నవంబర్ 20 (ప్రభాతవార్త):*

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 26న మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నట్లు అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము తెలిపారు. రైతు సంఘ నాయకులు దొడ్డా లక్ష్మీనారాయణ అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో అమర్లపూడి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2021లో రైతాంగానికి



రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కనీస మద్దతు ధరల చట్టం కొనుగోలుకు గ్యారెంటీ చేస్తూ వెంటనే జిల్లాలోని అన్ని మండలాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పంట కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పత్తి పంటపై 11శాతం పన్ను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం అమెరికాతో చేసుకున్న ఒప్పందాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, నూతన మార్కెట్ పాలసీ విధానాన్ని రద్దు చేయాలని, నూతన విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని అన్నారు. ఉపాధి హామీ పథకంలో వ్యవసాయ కార్మికులకు ప్రతి ఒక్కరికి 200 రోజులు పని కల్పించాలని, రోజు కూలి రూ.600లు ఇవ్వాలని తదితర డిమాండ్స్‌తో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసన చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతులు, వ్యవసాయ కార్మికులు సంఘటిత అసంఘటిత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకులు సుంకిపాక ధర్మ, మోరంపూడి శ్రీనివాసరావు, కోలికపోగు శ్రీనివాసరావు, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రావాలి..నష్టపోయిన వారికి న్యాయం చేయాలి

### ఎపి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎండి మునీర్ డిమాండ్

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 20 (ప్రభాతవార్త):*

ఇల్లు కోల్పోయి నిరాశ్రయులైన పేదలకు స్థానిక ఎమ్మెల్యే వచ్చి న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎండి మునీర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారులు, పోలీసుల దుర్మార్గపు చర్యతో నిరాశ్రయులైన పేద ప్రజలకు న్యాయం చేయాలంటూ సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష గురువారం నాటికి 3వ రోజుకు చేరుకుంది. దీక్షలో పాల్గొన్న మునీర్ మాట్లాడుతూ రెక్కాడితే కానీ డొక్కాడని పేదలు గుడిసెలు నిర్మించుకొని జీవిస్తుండగా అర్ధరాత్రి ఎటు వంటి సమాచారం లేకుండా నిర్దాక్షిణ్యంగా రెవెన్యూ అధికారులు, పోలీసులు కూల్చి వేయడం జరిగింది. ఇల్లు కోల్పోయిన ప్రజలంతా నిరాశ్రయులయి రోడ్డు మీద పడ్డారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి నష్టపోయిన పేద ప్రజలకు న్యాయం చేయాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన ప్రజలకు తగిన న్యాయం చేయకుంటే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి పేద ప్రజలకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని పార్టీ శ్రేణులు ముక్తకంఠంతో తెలియజేస్తున్నాయి. సిపిఐ చేస్తున్న నిరసన దీక్షకు సిపిఐ ఎంఎల్ నాయకులు గోకినపల్లి ప్రభాకర్ మద్దతు తెలిపి మాట్లాడుతూ ఎటువంటి సమాచారం లేకుండా అర్ధరాత్రి నిర్దాక్షిణ్యంగా వారి ఇళ్ళను కూల్చివేయడం అమానవీయ సంఘటన అని దీనిని సిపిఐ ఎంఎల్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ నిరసన దీక్షలో గిరిజన సంఘం నాయకులు, సిపిఐ నాయకులు ప్రజా సంఘాల నాయకులు, బాధిత ప్రజలు పాల్గొన్నారు.



## పిల్లల హక్కుల్ని కాపాడడం మన బాధ్యత:హెచ్‌ఎం హరిత

*అశ్వారావుపేట టౌన్, నవంబర్ 20 (ప్రభాతవార్త):*

పిల్లల హక్కుల్ని కాపాడడం, వారికి రక్షణగా నిలవడం మన బాధ్యత అని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత పేర్కొన్నారు.



గురువారం అశ్వారావుపేట కాంప్లెక్స్‌లోని పలు పాఠశాలల్లో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. నందమూరినగర్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతి రోజు విద్యార్థులు పాఠశాలకు రావాలని, సామాజిక మాధ్యమాలు మాదక ద్రవ్యాల జోలికి పోకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని అన్నారు. బాల్యం అందరికి అమూల్యసంపద అని బాల్యంలో ఆనందమయ జీవితాన్ని పొందేలా పిల్లల్ని ప్రోత్సహించాలని ప్రతి ఒక్కరూ బడిలోనే ఉండేలా చూడాలని ఆమె అన్నారు. విద్యార్థులకు బాలల హక్కులపట్ల అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి ప్రభాకరాచార్యులు, టీచర్లు కరిష్మాతబుసమ్, కళ్యాణి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొమ్మినేపల్లి లో పాఠశాలలను సందర్శించిన రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్

### తెలుగు, ఇంగ్లీష్ సబ్జెక్టులలో విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలన

### ఉపాధ్యాయుల బోధన ప్రక్రియ పర్యవేక్షణ మధ్యాహ్న భోజనం పరిశీలన

*కామేపల్లి,నవంబర్ 20 (ప్రభాతవార్త):*

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను స్టేట్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాస చారి గురువారం సందర్శించారు.విద్యార్థులతో ఈసీర్ ప్రోగ్రాం లో భాగంగా ఇంగ్లీష్ చదివించారు.విద్యార్థులు చక్కగా ఆంగ్లం చదవడంతో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులను అభినందించారు.అదే విధంగా తెలుగు కూడా చదివించి సంతృప్తిని వ్యక్తం చేశారు.5.వీ ప్రోగ్రాంలో భాగంగా పాఠశాల పరిసరాలు పరిశీలించారు.పాఠశాలలో ఉన్న ప్రీ ప్రైమరీ స్కూల్ కూడా పరిశీలించారు.ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్స్ అరుణ ను ఎన్రోల్మెంట్ నమోదు పెంచాలని సూచించారు.అంగన్వాడి సెంటర్లను కూడా సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సీఎంఓ వేణు,మండల విద్యాశాఖ అధికారి జి. వెంకటేశ్వర్లు,కొమ్మినేపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం పి. జ్యోతి,కొమ్మినేపల్లి కాంప్లెక్స్ సి ఆర్ పి చందు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.శంకర్,టీ.వెంకన్న, టీ.ఉమాదేవి అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## రిమోట్ కంట్రోల్ తో తూకం లో రైతులను మోసం చేస్తున్న దళారుల పై పిడి యాక్ట్ నమోదు చేయాలి

### తెలంగాణ రైతు సంఘం డిమాండ్

*వైరా టౌన్ నవంబర్ 20 (ప్రభాతవార్త)*

వైరా మండల పరిధిలోని పత్తి, మిర్చి ఎలక్ట్రిక్ కటాలు రిమోట్ కంట్రోల్ తో తూకం తక్కువ చూపించి రైతులను వరుసగా మోసం చేస్తున్న దళారుల పై పిడి యాక్ట్ నమోదు చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్,బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.గురువారం ఖమ్మం రైతు సంఘం ఆఫీస్ లో జరిగిన తెలంగాణ రైతు సంఘం సమావేశం లో రమేష్, రాంబాబు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక గ్రామాల్లో రైతులు నుంచి పత్తి, మిర్చి కొనుగోలు చేస్తూ ఎలక్ట్రిక్ కోటాల్లో తూకం రిమోట్ కంట్రోల్ తో తక్కువ చూపుతూ మోసం చేస్తున్న దళారుల పై పిడి యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అసలు పంటలు దిగుబడులు తగ్గి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు అని.ప్రభుత్వ కొనుగోలు, వ్యవసాయ మార్కెట్లో తక్కువ ధరలు రైతులు తమ ఇండ్లు వద్ద వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలు కి మొగ్గు చూపుతున్నారు అని దీని ఆసరా చేసుకుని దళారులు రైతులను భారీగా మోసం చేస్తున్నారని రైతులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా సాహెబ్, వాసిరెడ్డి ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు కునుపూడి మధు, సొసైటీ డైరెక్టర్ తాటికొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.






## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

*దమ్మపేట రూరల్ నవంబర్ 20 (ప్రభాతవార్త) :*

మండల కేంద్రంలోని గాయత్రి ఆశ్రమంలో శ్రీ ప్రేమ్ సుస్థిర మూర్తి జి ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద శిబిరాన్ని గురువారం నిర్వహించారు.మూర్తి జి మాట్లాడుతూ నెలలో రెండు గురువారాలు ఆయుర్వేద డాక్టర్




హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రోగిని ఉచితంగా పరీక్షించి అవసరమైతేనే చికిత్సకు మందులు తక్కువ ధరలో అందించనున్నట్లు తెలిపారు. నెలలో రెండు గురువారాలు గాయత్రి ఆశ్రమంలో ఉచిత ఆయుర్వేద శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. శిబిరంలో, సైనసైటిస్, చర్మ వ్యాధులు, మోకాళ్ళ నొప్పులు, కీళ్లవాతం, దీర్ఘకాల వ్యాధులకు వ్యాధులకు చికిత్స అందిస్తారని ఆయన తెలిపారు. గ్రామ ప్రజలతోపాటు,చుట్టుపక్కల గ్రామస్తులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

## రహదారి ప్రక్కనే చెత్త కుప్పలు...

*దమ్మపేట రూరల్ నవంబర్ 20 (ప్రభాతవార్త) :*

మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల పక్కనే చెత్త,చెదారం దర్శనమిస్తున్నాయి. గ్రామంలో పూర్తిస్థాయిలో చెత్త సేకరణ జరగటం లేదా జరిగితే డంపింగ్ యార్డ్ ఉండగా రోడ్డుపక్కనే చెత్తాచెదారం ఎందుకు



పేరుకుపోతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో రహదారులు వెంట చెత్త కుప్పలు పెరిగిపోయి దుర్వాసన వెదజల్లుతుంది. తక్షణమే అధికారులు రహదారి పక్కన చెత్త వేయకుండా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నిరుపేద మహిళకు కుట్టు మిషన్ వితరణ

*వైరా టౌన్ నవంబర్ 20 (ప్రభాతవార్త)*

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం గుట్టబడి స్కూల్ నందు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వై బుచ్చి రామారావు చేతుల మీదుగా లయన్స్ క్లబ్ సభ్యులు తిరుపతి శ్రీనివాసరావు మనవడు దీక్షిత్ పుట్టినరోజు సందర్భంగా వేముల దేవికి కుట్టు మిషన్ ను అందించారు. ఈ సందర్భంగా రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేందర్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలుగా జీవనాధారం కోసం నిరుపేద మహిళలకు రాయితీ ద్వారా కుట్టు మిషన్ అందిస్తున్నామని తద్వారా వారి కుటుంబ పోషణకు ఉపయోగపడుతుందని ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. శిక్షణ పొందిన స్త్రీలను గుర్తించి వారి కుటుంబ పోషణను దృష్టిలో ఉంచుకొని వైరా లయన్స్ క్లబ్ వారిని ఆదుకుంటూ వస్తుందని అన్నారు. నిరుపేదలకు సహాయం అందించడంలో క్లబ్బు అన్నివేళలా సహాయపడుతుందని ఈ సందర్భంగా ఉపేందర్ రావ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు, ట్రెజరర్ గద్దె నీరజ, తిరుపతి శ్రీనివాసరావు, వేముల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లకు రాం..రాం..

**ఏన్కూరు, నవంబర్ 20, ప్రభాతవార్త** :రాష్ట్రంలో జరగబోయే సర్పంచ్ ఎన్నికలపై బీసీ రిజర్వేషన్ల అంశం మరోసారి రగులు కుంది.స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని..ప్రభుత్వం ఇవ్వాలనుకున్న..50 శాతం రిజర్వేషన్లు దాటవద్దు అనే నిబంధన ఉండడంతో..ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలలో బీసీలకు 42 శాతం పార్టీ పరంగా ఇస్తామని తెలియజేస్తూ..పాత రొటేషన్ రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలను నిర్వహించేందుకు ముందుకు రావడం బీసీలలో తీవ్ర నిరుత్సాహం.. ఆవేదనకు దారితీస్తుంది. గతంలోనే హైకోర్టు..సుప్రీం కోర్టుల తీర్పులు..ఓటర్ల సంఖ్య..జనాభా శాతం..రాజ్యాంగ పరిమితుల పేరుతో బీసీ రిజర్వేషన్లు తగ్గించగా ప్రస్తుత పరిస్థితి కూడా దానికి కొనసాగింపుగానే కనిపిస్తోంది. గ్రామీణ పాలనలో ముఖ్య పాత్ర పోషించే బీసీ వర్గాలు రాజకీయం లో పాల్గొనడం తగ్గిపోవడం.యువతలో ఉత్సాహం సడలిపోవడం గ్రామస్థాయి అభివృద్ధి వ్యవస్థ ను ప్రభావితం చేసే అంశంగా రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. స్థానికంగా బలమైన సామాజిక వర్గాల మధ్య పోటీ పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాబోయే ఎన్నికలలో పాత రిజర్వేషన్లు అమలు చేయడం వల్ల రాజకీయంగా ఎవరికి ఎంతవరకు లాభ నష్టాలు ఉంటాయన్న చర్చ గట్టిగా వినిపిస్తుంది. పాత రిజర్వేషన్ అమలు వల్ల కొందరు బలమైన అ భ్యర్థులకు అవకాశం దక్కు తుండగా..బీసీ అభ్యర్థుల అవకాశం గణనీయంగా క్షీ ణించబోతుందన్న అభిప్రాయం ఉంది.ఇది ఏ పార్టీకి నేరుగా లాభం..నష్టం అనే కోణంలో కాకుండా..మొత్తం బీసీ వర్గానికి ప్రతికూలంగా మారే అవకాశం ఉందని నిపుణులు




చెబుతున్నారు. స్థానిక సంస్థలలో తగిన ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇచ్చినా ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంలో ఆ హామీ అమలు కానట్లు కనిపించడం..బీసీ వర్గాలలో అసంతృప్తికి దారితీస్తోంది బీసీ సంఘాలు..సామాజిక సంస్థలు పార్టీల పరంగా కాకుండా సరైన చట్ట పరమైన వ్యవస్థను అమలు చేసి రిజర్వేషన్లు శాశ్వతంగా భద్ర పరచాలని డిమాండ్ చేస్తున్నారు. బీసీ రాజకీయ భాగస్వామ్యం..స్థానిక పాలనలో వారి పాత్ర..రిజర్వేషన్ వ్యవస్థలో ఉన్న శా శ్వత సమస్యలు మళ్లీ హాట్ టాపిక్ గా మారాయి. బీసీలకు హక్కు వచ్చిన రిజర్వేష న్ల ను చట్టబద్ధం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సామాజిక వర్గాలు గట్టిగా కోరుతున్నాయి.

# ధన్యజీవి భూషయ్య: భాగం

**ఏన్కూరు,నవంబర్ 20, ప్రభాత వార్త :** ఏన్కూరు గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు మేడా భూషయ్య ధన్యజీవి అని.. పార్టీ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు కొనియాడారు. భూషయ్య పార్థివ దేహానికి ఎర్ర జెండా కప్పి..పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. హేమంతరావు మాట్లాడుతూ.. పేద ప్రజల సమస్యలపై పెద్ద ఎత్తున పోరాటం సాగించాడని..నిరు పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించార ని.. పార్టీ సీనియర్ నాయకుడు గా పార్టీకి గొప్ప సేవ చేశాడని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, యర్రా బాబు,జాగర్లమూడి రంజిత్ కుమార్, అమరనేని వీరభద్రం, బానోత్ రాంబాబు, కార్యకర్తలతో పాటు,వివిధ పార్టీల ప్రముఖులు పాల్గొని నివాళి అర్పించారు.

వివిధ పార్టీల నాయకులు ఘన నివాళులు. భూషయ్యకు వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు. కాంగ్రెస్..బీజేపీ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు లచ్చిరాం నాయక్,కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు వేముల కృష్ణ ప్రసాద్,బీజేపీ రా ష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవ్వూరి నాగేశ్వరరావు,వివిధ పార్టీల నా యకులు పూర్ణకంటి మైసరావు,చింతనబోయిన





సీతారాములు,స్వర్ణ ప్రహ్లాద రావు, ఇటికాల రాజు,తదితరులు నివాళులర్పించారు.

# విధుల నిర్వాహణలో నిరక్ష్యం వహించవద్దు

### ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభం

**కారేపల్లి నవంబర్ 20 ప్రభాతవార్త** గ్రామపంచాయతీలలో విధుల నిర్వహణలో పంచాయతీ కార్యదర్శులు నిరక్ష్యం వహించవద్దని కొద్ది రోజుల్లో జరగబోయే పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ నేటి నుండి ప్రారంభమవుతుందని ఎంపీడీవో శ్రీనివాస రావు ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ లు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ డిసెంబర్ రెండవ వారంలో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగే అవకాశం ఉందని పోలింగ్ స్టేషన్లకు సంబంధించి చేర్పులు మార్పులు ఉంటే నిశితంగా పరిశీలించాలని సూచించారు.సవరణకు ఎస్ఈసీ షెడ్యూలు విడుదల చేసిందని శుక్రవారం నుండి. నవంబర్ 23 వరకు గ్రామాల్లో ఓటర్ల జాబితాలను



సవరించాలని తెలుపుతూ ఈ నెల 20న ఓటర్ల దరఖాస్తులు, తప్పుల సవరణ, అభ్యంతరాల స్వీకరణ, ఈ నెల 21న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల పరిష్కారం, 23న తుది ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల ప్రచురణ ఉంటుందని ఎన్నికల సంఘం ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు తెలిపారు.కొత్త ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల స్వీకరణ, తప్పులు సరిదిద్దే ప్రక్రియ చేపట్టాల్సి ఉంటుందన్నారు. పేరు తప్పులు, అడ్రస్ మార్పులు, మరణించినవారి పేర్ల తొలగింపులు ఉంటాయన్నారు. ఇంటి పన్నుల వసూళ్ల విషయమై ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో కార్యదర్శులు పంచాయతీలను పరిశుభ్రంగా ఉంచటంతో పాటు, ఇంటి పన్ను వసూళ్లలో వేగం పెంచాలని, నూరు శాతం వసూళ్లు చేయాలని ఆదేశించారు. ప్రతి పంచాయతీలో ట్రేడింగ్ లైసెన్సులు రెన్యువల్ చేయించాలని సూచించారు . పంచాయతీలోని సైడ్ కాలువలు శుభ్రంగా ఉంచేలా చూడాలని అన్నారు. పంచాయతీ లలోనే ట్రాక్టర్లను గ్రామంలో తిప్పాలని, చెత్త చదారం లేకుండా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. చాలామంది వరకు కార్యదర్శులు ఇంటి పన్ను వసూళ్లలో ముందంజలో ఉన్న కొన్ని పంచాయితీలలో పన్నుల వసూళ్లలో జాప్యం జరుగుతుందని అన్నారు. పంచాయతీలో పర్యటిస్తూ వసూళ్ల కార్యక్రమం ముమ్మరం చేయాలన్నారు. స్థానిక పంచాయతీలలోనే మల్టీపర్పస్ వర్కర్లతో కలిసి నూరు శాతం పన్ను వసూళ్లు చేయాలని కోరారు.

## బాలల హక్కుల పరిరక్షణ సమిష్టి ప్రతిజ్ఞ

**కారేపల్లి నవంబర్ 20 ప్రభాతవార్త** బాలల హక్కుల పరిరక్షణ కోసం తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో పాటు ప్రతి ఒక్కరూ సమిష్టిగా బాధ్యత వహించాలని కస్తూర్బా గాంధీ విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ ఝాన్సీ సౌజన్య అన్నారు. కారేపల్లి లో గల కస్తూరిబావిద్యాలయం నందు గురువారం బాలల హక్కులపై విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ప్రపంచ బాలల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నవంబర్ 20న బాలల హక్కులను రక్షించడానికి జరుపుకుంటారని తెలిపారు. బాలల హక్కులు అంటే పిల్లల సంరక్షణ, అభివృద్ధి, మనుగడభాగస్వామ్యం కోసం రూపొందించబడిన ప్రాథమిక హక్కులు. వీటిలో విద్య, ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం, సరైన జీవన ప్రమాణాలు, గుర్తింపు, శారీరక, మానసిక, నైతిక దాడుల నుండి రక్షణ వంటివి ఉంటా యన్నారు ఈ హక్కులు పిల్లలు సురక్షితంగా సంతోషంగా ఎదగడానికి అవసరమైనవి. అన్నారు. పిల్లలు ప్రధానంగామనుగడ హక్కు అంటే జీవించే హక్కు, సరైన ఆహారం,నీరు, ఆరోగ్య సంరక్షణ, సురక్షి తమైన ఆశ్రయం పొందడం. అని తెలిపారు. దుర్వినియోగం, దోపిడీ, శారీరక హింస,హానికమైన పనుల నుండి రక్షణ పొందేది రక్షణ హక్కు అన్నారు.విద్య, ఆటలు,మానసిక, శారీరక, నైతిక, మరియు సామాజిక అభివృద్ధికి అవసరమైన అన్ని వనరులు పొందడం. అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం అన్నపూర్ణ జి విజయలక్ష్మి కే కవిత ఏం స్వాతి అనూష పాల్గొన్నారు.




## ఆదర్శ పాఠశాలలో మౌలిక సదుపాయాల పరిశీలన

**కారేపల్లి నవంబర్ 20 ప్రభాతవార్త** విద్యార్థులకు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా పరిసరాల పరిశుభ్రతను పాటించాలన పాఠశాల విద్యా డైరెక్టర్ శ్రీనివాసచారి అన్నారు.మండల కేంద్రమైన కారేపల్లి లో గల ఆదర్శ పాఠశాల యందు మౌలిక సదుపాయాలపై గురువారం పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస చారి పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. అనంతరంవిద్యార్థులకు ఏర్పాటుచేసిన గ్రంథాలయంలో పుస్తకాలను పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థుల టాయిలెట్స్ నిర్వహణ చూసి పలు సూచనలు చేశారు. స్పోర్ట్స్ కిచెన్, స్టోర్వాస్టల్, పాఠశాల ఆట స్థలాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. డైరెక్టర్ తో పాటు మండల విద్యాశాఖ అధికారి జయరాజు, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ ప్రవీణ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఎలియట్ ప్రేమ్ కుమార్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలు ఆర్థికంగా ఎదగాలి



**ఏన్కూరు,నవంబర్ 20, ప్రభాత వార్త :** డ్వాక్రా సంఘాల మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాల ని..ఎస్.బి.ఐ బ్యాంకు ఖమ్మం( ఆర్ ఎం) రీజనల్ మేనేజర్ బి.రాజశేఖర్ అన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా..ఏన్కూరు బ్రాంచ్ ఎ స్.బి.ఐ బ్యాంకు ఆధ్వర్యంలో తూతక్క లింగన్నపేట గ్రామంలో సమైక్య స్వయం సహాయ క సంఘాలకు రుణాల మంజూరు నిర్వహించారు. ఎస్.బి.ఐ బ్యాంక్ ఖమ్మం (ఆర్ఎం) రీజినల్ మేనేజర్ బి.రాజశేఖర్..సీఎం క్రెడిట్ ఖ మ్మం ఆఫీసర్ శ్రీలక్ష్మి ..ఆర్ బి వో డిప్యూటీ మేనేజర్ సురేష్ పాల్గొన్నారు. ఏన్కూరు ఎస్.బి.ఐ బ్రాంచ్ నుంచి స్వయం సహాయక సంఘాలకు కోటి.50 లక్షల రూపాయలు రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. సహాయ క సంఘాలు పొదుపు చేస్తూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు. బ్రాంచ్ మేనేజర్ బి.జగన్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఎస్.బి.ఐ బ్రాంచ్ మేనేజర్ జగన్ మాట్లాడుతూ..మండలంలోని ప్ర తి ఒక్కరు ఎస్.బి.ఐ బ్యాంక్ లో ఖాతా తెరవాలని ఆయన కోరారు.ఎస్.బి.ఐ బ్యాం కులో అతి తక్కువ డబ్బుతో ఇన్సూరెన్స్ ప్రీమియం లభిస్తుందని ఆయన అన్నారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన ప్రీమియం కేవలం 436.రూపాయలకే ఒ క సంవత్సరం జీవిత బీమా లభిస్తుందని అన్నారు.దీనికి18.సంవత్సరాల నుండి 50 సంవ త్సరాల మధ్య వయస్సు ఉన్న ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాదారులందరికి ఈ పథకం వర్తిస్తుందని ఆయన అన్నారు.ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన యాక్సి డెంట్ ప్రీమియం కేవలం 20.రూపాయలకు రెండు లక్షల రూపాయల జీవిత భీమా లభిస్తుందని..ప్రమాదం కారణంగా శాశ్వత వైకల్యానికి కూడా బీమా వర్తిస్తుందని అన్నారు.అనంతరం బ్యాంకు అధికారులను మహిళా మండల సమైక్య స్వ యం సహాయక సంఘాల ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనం తరం కోటి.యాభై లక్షల రూపాయల చెక్కును మహిళా సంఘాలకు వారు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ బి వో డిప్యూటీ మేనేజర్ సురేష్, ఏన్కూరు బ్రాంచ్ మేనేజర్ బి జగన్,ఫీల్డ్ ఆఫీసర్ రాకేష్,బ్యాంక్ సిబ్బంది ప్రవీణ్కుమార్,అఖిల్,రాంబాబు,సతీష్,నరసింహారావు,వెంకట్ పాల్గొన్నారు.

## కామేపల్లి లో ముగిసిన కార్తీక మాస ఉత్సవాలు

**కామేపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త:** కామేపల్లి లో గత నెల రోజులుగా నిర్వహిస్తున్న కార్తీక మాస ఉత్సవాలు గురువారం అత్యంత వైభవం గా ముగిశాయి.బాలత్రిపుర సుందరి సమేత ఇష్టకామేశ్వరి స్వామి గురు మందిరం లో నెలరోజులుగా శివునికి పంచామృత అభిషేకాలు,మహాన్యాస పూర్వక రుద్రా భిషేకం,బిల్వార్చన,నిత్య పూజా కార్యక్రమా లు తోపాటు ఆకాశదీపాన్ని ప్రతినిత్యం నిర్వహించారు. అవధూతేంద్ర భక్త మండలి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం,కార్తీక పురాణం శ్రవణం చేశారు. ఈ కార్యక్రమా లలో తుంగతుర్తి సాయి రామకృష్ణ,నరసింహా శర్మ నిర్వహించగా ఆలయ కమిటీ చైర్మన్ గొట్టుపర్తి శివాజీ పర్యవేక్షించారు.

## పూజా, అన్నప్రసాద కార్యక్రమాల్లో పాల్గొన్నడాక్టర్ మట్టా దయానంద్





**కల్లూరు, నవంబర్ 20, ప్రభాతవార్త**

కల్లూరు మండలం, పుల్లయ్య బంజర్ గ్రామం లో కార్తీక మాసం సందర్భంగా గురువారం శివాలయం గుడి లో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమం, అన్నప్రసాద కార్యక్రమాల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ భక్తులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు, యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహ రావు, పుల్లయ్య బంజర్ కాంగ్రెస్ కమిటీ, పుల్లయ్య బంజార్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కల్లూరు పట్టణం, మండల, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## పేరువంచ నుంచి శ్రీ వెంకటేశ్వర స్వామి మహిళా భక్తులు పాదయాత్ర

**కల్లూరు, నవంబర్ 20, ప్రభాతవార్త:** కల్లూరు మండల పరిధిలోని పేరువంచ శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం పాదయాత్ర తో పేరువంచ భక్తులు గురువారం తరలి వెళ్లారు. జమలాపురంలో వేంచేసిన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం పాదయాత్రతో వెళ్తున్న భక్తులు ఇనపాల పుల్లమ్మ, భక్త బృందం పేరు వంచ గ్రామం పాడిపంటలతో విరజిల్లాలని గ్రామస్తులు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ మధిరకు సమీపంలో ఉన్న జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం కు వెళ్లే వారితో పాదయాత్రలో పాల్గొని దిగ్విజయంగా తిరిగి రావాలని కోరుతూ కొండపల్లి వాసు శ్రీనివాసరావు లు పలు జాగ్రత్తలను తెలియజేశారు.



## కళాశాలలలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ

**కల్లూరు, నవంబర్ 20, ప్రభాతవార్త:**

కల్లూరు లోని గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల, గురుకుల కళాశాలను ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థిని విద్యార్థులతో తరగతుల నిర్వహణ వసతులు సైన్స్ విద్యార్థుల ప్రాక్టికల్స్ జరిగే విధానం అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపాల్ షకీలా భాను కనకదుర్గాలతో మాట్లాడారు. రికార్డులు తనిఖీ లతోపాటు పలు అంశాలపై అధ్యాపకులతో సమీక్ష చేశారు. అనంతరం కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం పై ప్రోగ్రాం అధికారి వీరభద్రంతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



శ్రీనివాసరావు కిరణ్, అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం, అంగన్ వాడి భవనం పరిశీలించిన దయానంద్





**కల్లూరు, నవంబర్ 20, ప్రభాతవార్త:**

కల్లూరు మండలం, పుల్లయ్య బంజర్ గ్రామం లో, తూర్పు లోకారం గ్రామం లో గురువారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పర్యటించారు. పుల్లయ్య బంజర్ లో వారి ధాన్యం కొనుగోలు కేంద్రం ను పరిశీలించి రైతు సోదరులతో, రైతు కూలీల తో మాట్లాడి రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలు గురించి మాట్లాడారు. తూర్పు లోకారం గ్రామం లో అంగన్వాడీ భవనం ను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు, యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహ రావు,పుల్లయ్య బంజర్ గ్రామ, తూర్పు లోకారం ఇందిరమ్మ కమిటీ, కాంగ్రెస్ కమిటీ, పుల్లయ్య బంజర్, తూర్పు లోకారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కల్లూరు పట్టణ, మండల, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నేడు చెకుముకి టాలెంట్ టెస్ట్

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 20:** ఈ నెల 21 న మణుగూరు మండల స్థాయి జన విజ్ఞాన వేదిక మండల స్థాయి చెకు ముఖి టాలెంట్ టెస్ట్ మణుగూరు జడ్పి కో ఎడ్యుకేషన్ స్కూల్ నందు మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించనున్నట్లు న జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కల్చరల్ సెక్రెటరీ లింగంపల్లి దయానంద్, జన విజ్ఞాన వేదిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్విరాన్మెంట్ కార్యదర్శి, టీఎస్ యుటిఎఫ్ మణుగూరు మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ షేక్ మీరా హుస్సేన్ గురువారం తెలిపారు. మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లకు హై స్కూల్స్ నుండి 8వ తరగతి నుండి టాపర్ తొమ్మిదవ తరగతి నుండి టాపర్, 10వ తరగతి నుండి టాపర్ తో మొత్తం ముగ్గురితో కూడిన టీం లు హాజరు కావాలన్నారు. మండల స్థాయిలో ఎంపికైన టీం జిల్లా స్థాయికి ఎంపిక చేయబడుతుందని, జన విజ్ఞాన వేదిక టెస్టులను విద్యార్థులు రాయడం వల్ల విద్యార్థులలో



శాస్త్రీయ దృక్పథం వైజ్ఞానిక వైఖరులు పెంపుందుతాయని, సైన్స్ పట్ల జిజ్ఞాస పెరిగి కాబోయే శాస్త్రవేత్తలుగా మారుతారని. కావున హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు తమ స్కూల్స్ నుండి టీం లను మండల స్థాయి పోటీలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఆర్. కళ్యాణి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వేణు, టీచర్స్ రాజసింహా, లలిత, మమత ,కళ్యాణ్, సింధు, ప్రియా, పాషా ,వహీద్ తదితరులు పాల్గొన్నారు.




## సత్తుపల్లి సొసైటీ చైర్మన్ కృష్ణయ్యకు అవార్డు ప్రధానం...

**సత్తుపల్లి నవంబర్ 20 ప్రభాతవార్త :**



సత్తుపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎసిఎస్) చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్యకు 72వ అఖిలభారత సహకార వారోత్సవాలు ముగింపు సందర్భంగా హైదరాబాదులో గురువారం తెలంగాణ సహకార సంఘం యూనియన్ ఆధ్వర్యంలో కృష్ణయ్యను ఘనంగా సన్మానించి అవార్డు బహుకరించారు. ఖమ్మం జిల్లాలో సత్తుపల్లి సొసైటీ అధ్యక్షులుగా 21 సంవత్సరాలు నుండి ఏకగ్రీవంగా ఎన్నికవుతూ ప్రజలకు సేవ చేస్తూ వస్తున్న చల్లగుండ్ల కృష్ణయ్యను తెలంగాణ సహకార సంఘం యూనియన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న అఖిలభారత 72వ సహకార సంఘం వారోత్సవాలు ముగింపు సందర్భంగా వారి సేవలను గుర్తిస్తూ కృష్ణయ్యను ఉత్తమ సొసైటీ చైర్మన్ గా ఎంపిక చేస్తూఘనంగాసన్మానించి ప్రశంసా పత్రాన్ని,అవార్డును ప్రదానం చేశారు. సహకార విద్యా శిక్షణ సంస్థ తెలంగాణ సహకార యూనియన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని సహకార సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు. అత్యంత ఘనంగా జరిగిన ఈ కార్యక్రమానికి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి అన్నపూర్ణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా నల్గొండ డిసిసిబి చైర్మన్ కుంభంశ్రీనివాస్ రెడ్డి, నాప్స్ కాబ్ వైస్ చైర్మన్, కరీంనగర్ డిసిసిబి చైర్మన్ కొండూరు రవీందర్ రావు పాల్గొని కృష్ణయ్యను శాలువాతో ఘనంగా సత్కరించి ప్రశంసా పత్రాన్ని అవార్డును బహుకరించారు. అభినందనలు తెలిపిన పాలకవర్గం...సత్తుపల్లి పిఎసిఎస్ చైర్మన్ చల్లగుండ్ల కృష్ణయ్యను జిల్లా స్థాయిలో ఉత్తమ సీనియర్ చైర్మన్ గా తెలంగాణ సహకార సంఘం యూనియన్ హైదరాబాదు వారి ఆధ్వర్యంలోఎంపిక చేస్తూ గురువారం హైదరాబాదులో సన్మానించి ప్రశంసా పత్రం అవార్డును బహుకరించటం పట్ల సొసైటీ పాలకవర్గం, సీఈఓ వీరాస్వామి, సొసైటీ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలు...

**సత్తుపల్లి నవంబర్ 20 ప్రభాతవార్త:**

బాలల హక్కుల వారోత్సవాలు సందర్భంగా సత్తుపల్లి మండలం కాకర్లపల్లి జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని మెహరిన్ స్రా బేగం ఆధ్వర్యంలో గురువారం కార్యక్రమం జరిగింది.బాలల హక్కుల వారోత్సవాలు లో భాగంగా 14 నుంచి 20వ తారీకు వరకు జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా కాకర్లపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల లో బాల బాలికలకు ,బాలల హక్కుల గురించి వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం ,మాదకద్రవ్యాల పై అవగాహనపిల్లల వాయిస్ తీసుకోవడం ప్లెడ్జ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవికాకర్లపల్లి పంచాయతీ పరిధిలో అంగన్వాడి సిబ్బంది స్కూల్ హెడ్ మాస్టర్ ఇంచార్జ్ సత్యనారాయణ పాల్గొన్నారు.



# నిరుపేద వ్యవసాయ కూలీలకు రూ.12 వేల ఆర్థిక సహాయాన్ని వెంటనే అందించాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ డిమాండ్

*నేలకొండపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త:*

భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీలకు రూ.12వేలు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం వెంటనే అందచేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం నేలకొండపల్లి లోని భాజా నాగేశ్వరరావు మామిడి తోటలో వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ కమిటీ సమావేశం డివిజన్ అధ్యక్షుడు కేవి రామిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలో భాగంగా గ్రామీణ పేదలకు రూ.12 వేలు ఆర్థిక సహాయాన్ని ఉపాధి హామీ పనితో సంబంధం లేకుండా నేరుగా అందించాలని ఆయన చెప్పారు. ఉపాధి హామీ పని దినాలను 100 రోజుల నుండి 150 రోజులకు పెంచాలని, 300 నుండి 400 రూపాయల రోజువారి కూలీ అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు లేని వ్యవసాయ కూలీలకు స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో మొదటి ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ అధ్యక్షులు కేవి రామిరెడ్డి, కార్యదర్శి నంద్ర ప్రసాద్, నాయకులు పొన్నగంటి సంగయ్య, పెదపాక మల్లేశ్వరరావు, వడ్లమూడి నాగేశ్వరరావు, వెంకన్న, సరోజినీ, కట్టెకోల వెంకటేశ్వర్లు, దుగ్గి నరసింహారావు, ఎస్.కే మహమ్మద్, నెరసుల వెంకటేశ్వర్లు, గడిపూడి స్వామి, మల్లికార్జునరావు, పద్మ, జానకి, పూజిత, తదితరులు పాల్గొన్నారు.






# మండల టిఎస్ యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగాజే.జ్యోతి, టి. గురవయ్య ఎన్నిక

*నేలకొండపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త:*




నేలకొండపల్లి మండల టిఎస్ యుటిఎఫ్ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా జే.జ్యోతి, టి. గురవయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం నేలకొండపల్లి నందు జరిగిన టిఎస్ యుటిఎఫ్ మండల కమిటీ సమావేశంలో సంఘం మండల కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ ఉపాధ్యాక్షులుగా విజయ్ కుమార్, కె.వెంకటరమణ, కోశాధికారిగా టి.కోటేశ్వరరావు, కార్యదర్శు లుగా వి.మురళీ, డి.అరుణ, బీ.ప్రతిమ, బీ.శ్రీనివాసరావు, షరీఫ్. ఎస్.నాగార్జున, మండల అడిటర్ గా చిన్న మోలాలి, కన్వీనర్ గా ఎస్.కె.నవాబ్ సాహెబ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం, జరిగిన సమావేశంలో పలు తీర్మానాలను అమోదించారు. ఈ నెల 30వ తేదీన కల్లూరు లో జరిగే టిఎస్ యుటీఎఫ్ జిల్లా స్థాయి విస్తృత సమావేశంను విజయవంతం చేయాలని నూతన కార్యవర్గం పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# వివాదాస్పదంగా నూతన మద్యం దుకాణాల నిర్మాణం!!

### నిబంధనలకు విరుద్ధంగా తెర వెనుక ఆబ్కారీ శాఖ వ్యూహం!!

### బఫర్ జోన్ లో అనుమతి లేకుండానే నిర్మాణాలు...

### ఎస్సారెస్పీ కాలువ కబ్జా,పట్టించుకోని ఇరిగేషన్ డిఈ.

*తిరుమలాయపాలెం, నవంబర్ 20( ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం మండలంలో మద్యం దుకాణాల వ్యవహారం వివాదాస్పదంగా మారుతుంది. నూతనంగా మద్యం దుకాణాలను దక్కించుకున్న వ్యాపారులు గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న మద్యం దుకాణాలలో కాదని ఇతరత్రా ప్రాంతాల్లో కొత్తగా మద్యం దుకాణాల నిర్మాణాలను చేపడుతున్నారని జరుగుతున్న ప్రచారం ఈ వివాదానికి బలంచేకూర్చుతుంది.మండల కేంద్రంలో ఎస్సార్ఎస్పీ కాలువకి ఆనుకుని చేపడుతున్న నూతన భవన సముదాయం నిర్మాణం దీనికి మరింత ఆద్యం పోసింది.ఈ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవని,ఇది అక్రమ నిర్మాణమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు... వంత పాడుతున్న ఇరిగేషన్ డిఈ..?భవిష్యత్ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన నీటి పారుదల శాఖ(ఇరిగేషన్) అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడంతోనే బఫర్ జోన్ లో నిర్మాణాలు జరుగుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇది అక్రమంగా చేపట్టిన నిర్మాణమని పలువురు నీటిపారుదల శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సరే కనీస స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉండగా ఎస్సారెస్పీ కాలువకు 42 మీటర్ల లోపు నిర్మాణం జరుగుతున్నా ఉన్నతాధికారులకి సమాచారం ఇచ్చి చర్యలు తీసుకోవాల్సిన ఓ నీటిపారుదల శాఖ డిఈ పెద్ద ఎత్తున అమ్యామ్యాలు తీసుకుని అనుమతి లేని నిర్మాణాలకు వంత పాడుతున్నారని బాహాటంగానే గుసగుసలాడుతున్నారు.అధికార పార్టీ నేతలను మచ్చిక చేసుకోవడానికి వారి ఆదేశాలను తూచా పాటిస్తూ రూల్స్ కి విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లుగా వినికిడి... తెర వెనుక ఎక్సైజ్ అధికారుల వ్యూహం..!మద్యం దుకాణాల ఏర్పాటుకి గతంలో భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం కీలక మార్గదర్శకాలు విడుదల చేసింది.రాష్ట్రీయ రహదారుల పై మద్యం దుకాణాలను ఏర్పాటు చేయాలంటే 200 మీటర్లు పైగా వ్యత్యాసం ఉండాలని ఆదేశాలను జారీ చేసింది.కానీ తిరుమలాయపాలెం మండలంలో నూతన మద్యం దుకాణాల నిర్మాణం అంటూ చేపడుతున్న భవన నిర్మాణాలకు రాష్ట్ర రహదారి నుండి కనీసం 150 మీటర్ల దూరం కూడా లేదని సమాచారం.రాజు తలచుకుంటే దెబ్బలకి కొదువ అన్నట్లుగా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు నిబంధనలకు తూట్లు పొడిచి తిరకాసు మెలికలు పెడుతూ వ్యత్యాస దూరం ఎక్కువగా వచ్చేలా తెర వెనుక వ్యూహ రచన చేస్తున్నట్లుగా విశ్వసనీయ వర్గాల సమాచారం.ఏది ఏమైనాప్పటికి రాబోయే కొత్త సంవత్సరంలో ప్రారంభించనున్న మద్యం దుకాణాలను ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాత దుకాణాల్లోనే కొనసాగిస్తే తప్పా ఈ వివాదం ముగిసేలా లేదు.



# ఇందిరమ్మతో సొంతింటి కల నెరవేరుతుంది

### కాంగ్రెస్ సేవాదల్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ నాగరాజు

*నేలకొండపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదోళ్ళ సొంతింటి కల నెరవేరుతుందని కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు వెల్లడించారు. గురువారం మంగాపురంతండా గ్రామంలో ఇందిరమ్మ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో అయిన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బచ్చలకూరి నాగరాజు మాట్లాడుతూ గత పదేళ్ల లో ఒక్క ఇంటిని కూడ ఇవ్వకుండా గత ప్రభుత్వం పేదలను నిరక్ష ్యం చేసిందని అన్నారు. కానీ నేడు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత పేదోడి సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పేదలు ప్రభుత్వం కు రుణపడి ఉంటారని అన్నారు. ఇందిరమ్మ నూతన గృహ ప్రవేశం సందర్భంగా లబ్ధిదారుల ఆనందం కళ్లలో చూసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిన్నా నాయక్, సునీల్ నాయక్, హరి, బాలాజీ పాల్గొన్నారు.



# మట్టిని తరలిస్తున్న టిప్పర్ ను పట్టుకున్న రెవెన్యూ అధికారులు...

*తిరుమలాయపాలెం, నవంబర్ 20(ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని గ్రామ శివారు(రమణ తండా మార్గంలో) నుండి టిప్పర్ లో మట్టిని లోడ్ చేసి అక్రమంగా తరలిస్తుండగా గురువారం రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు.గత కొన్ని రోజులుగా మట్టిని తరలిస్తున్నారనే సమాచారం మేరకు గిర్దావర్ పవన్ స్థానిక కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం సమీపంలో టిప్పర్ ను పట్టుకుని సీజ్ చేసి స్థానిక తహశీల్దార్ కార్యాలయంనకు తరలించారు.అనేక టిప్పర్ ల ద్వారా మట్టి రవాణా జరుగుతున్న నేపథ్యంలో ఒక్క టిప్పర్ ను మాత్రమే పట్టుకుని మిగతా టిప్పర్ లను విడిచిపెట్టడం పలు అనుమానాలకు తావిస్తుంది.ఒకానొక దశలో మట్టి రవాణా అంటేనా అక్రమార్కుల కన్ను తిరుమలాయపాలెం మండలం పై పడుతుంది.ఇక్కడి నుండైతే మట్టిని సులభతరంగా తరలించవచ్చునేది మట్టి మాఫియాదారుల భావన.ఇకనైనా సంబంధిత అధికారులు మట్టి మాఫియాను అడ్డుకోకపోతే ప్రకృతి గుట్టలు అంతరించిపోయే అవకాశం ఉంది.



# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలి

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని**

**3 విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం**

**గ్రామపంచాయతీ ఎన్నికల సన్నద్ధతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమిషనర్**




**ఖమ్మం, నవంబర్ 20, ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి, సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ, ఓటర్ జాబితా తయారీపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు. హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొనగా, కలెక్టరేట్ నుంచి పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భం గా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు త్వరలో నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయించిందని, సజావుగా ఎన్నికలు జరిగేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకో వాల్సి ఉంటుందని అన్నారు. 3 విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలను కుంటే, ప్రతి ఫేజ్ లో ఏ మండలాలు ఎన్నికలు జరగాలో జిల్లా వారీగా ప్రణాళికలు అందించాలని అన్నారు.పంచాయతీ తుది ఓటర్ జాబితాకు సంబంధించి ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరించి, ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి పోలింగ్ కేంద్రాలు, ఫోటోలతో కూడిన ఓటర్ జాబితా ప్రచురణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత ఎంసిసి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ఎంసిసి ఉల్లంఘనపై వచ్చే ప్రతి ఫిర్యాదు పరిష్కారానికి యంత్రాంగం సిద్ధం చేసుకోవాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ అధికారులతో మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ, వార్డులకు సంబంధించి రిజర్వేషన్ ప్రక్రియ ఖరారు చేసి చెక్ చేసుకోవాలని, ప్రతి వర్గంలో మహిళలకు రిజర్వేషన్ 50 శాతం అమలు కావాల్సి ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో!! జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా పంచాయతి అధికారి ఆశాలత, జెడ్పి డిప్యూటీ సిఇఒ నాగపద్మజ, డివిజనల్ పంచాయతీ అధికారులు విజయలక్ష్మి, రాంబాబు, ఎన్నికల విభాగం సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తీరు మార్చుకోని దేవస్థాన సిబ్బంది

(మొదటి పేజీ తరువాయి..)

ఏంటని రామ భక్తులు విస్మయానికి గురయ్యారు. దీంతో దేవస్థాన సిబ్బంది తీరు మార్చుకోవడం లేదంటూ విమర్శల వర్షం కురిపించారు.

వివరాలలోకి వెళితే.... ఇటీవల భద్రాచలం పట్టణంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని ఒక అసోసియేషన్ వనభోజనాలను ఏర్పాటు చేసుకోగా... ఆ వనభోజనాల్లో శ్రీ స్వామివారి చక్కర పొంగలి ప్రసాదం ప్రత్యేకంగా ఏర్పాటు చేయదలిచారు. ఈ తరుణంలో ఒక కేజీ రూ.400లు చొప్పున ఐదు కేజీలకు గాను రూ.2000లు చెల్లించారు. ప్రసాద తయారీ అనంతరం ప్రసాదాన్ని కవర్లో ప్యాక్ చేసి ఇచ్చే తరుణంలో... ప్రసాదం కోసం ఆర్డర్ ఇచ్చినవారు... మాకు ప్లాస్టిక్ కవర్లో వద్దు... మా వెంట తీసుకుని వచ్చే బాక్స్ లో వేసి ఇవ్వండని కోరారు. కోరిక మేరకు బాక్స్ లో వేయగా ప్రసాదం గల బాక్స్ బాగా బరువెక్కింది. ఒక వ్యక్తి మోయలేని పరిస్థితుల్లో ప్రసాదం ఉన్న బాక్స్ ను తీసుకు వెళ్తుండగా దేవస్థానంలో విధులు నిర్వర్తిస్తున్న స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్పీఎఫ్) కానిస్టేబుల్ లకు అనుమానం వచ్చింది. వెంటనే బాక్స్ ని స్వాధీనం చేసుకొని కాటా వేయగా ఆ బాక్స్ బరువు 32 కేజీలు వచ్చింది. ఇదేమిటని ఎస్పీఎఫ్ సిబ్బంది ప్రశ్నించగా... ప్రసాదాన్ని తీసుకోని వెళ్లే వ్యక్తి బాక్స్ బరువే సుమారు 6 కేజీలు ఉంటుందని తెలియజేశారు. సరే ఆరు కేజీలు తీసేద్దాం మరి మిగతా బరువు ఎక్కడి నుండి వచ్చింది అని ఎస్పిఎఫ్ కానిస్టేబుళ్ళు ప్రశ్నించారు. దీంతో దేవస్థానం వర్గాలు బదులిస్తూ... ఎప్పటిలాగే ఈసారి కూడా ప్రసాదం తయారుచేసి ఇచ్చామని, ప్రసాదం తయారు చేసే క్రమంలో దాన్ని లో కలిపే పదార్థాల బరువును కూడుకొని అదనంగా బరువు వస్తుందని తెలియజేశారని సమాచారం.

ఈ ఘటనతో విస్మయానికి గురైన రామభక్తుల మదిలో అనేక ప్రశ్నలు వెంటాడాయి. చక్కెర పొంగలి ప్రసాదాన్ని తయారు చేసి కేజీల మాదిరి అమ్ముతున్నారా....? లేదా ఆర్డర్ ప్రకారం తయారు చేస్తున్నారా....? ఆర్డర్ ప్రకారమే తయారు చేస్తే దానిలో కలిపే ముడి పదార్థాల విలువ అధికంగా ఉంటుందని, దీనివలన దేవస్థాన ఆదాయానికి భారీగా గండి పడే అవకాశం ఉందని తమ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు.రామ భక్తుల అనుమానాలను భద్రాద్రి దేవస్థాన అధికారులు ఏ విధంగా నివృత్తి చేస్తారని తీవ్ర ఉత్కంఠంగా ఎదురుచూస్తున్నారు. ఈ మేరకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి దామోదర్ రావు వివరణ కొరకు ప్రభాతవార్త చరవాణి ద్వారా సంప్రదించగా స్పందించకపోవడం గమనార్హం.

# కట్టుకున్న వాడే.. కాలయముడు.!

(మొదటి పేజీ తరువాయి..)

తలెత్తిన మనస్పర్థలు చిలికి చిలికి గాలి వానలా మారి హత్యలకు పురిగొల్పాయి. భార్యను కిరాతకంగా గొంతు కోసి చంపిన భర్త అడ్డువచ్చిన కుమార్తె ను కూడా వదిలిపెట్టకుండా.. కత్తి తో దానికి పాల్పడడంతో ఆ చిన్నారికి సైతం తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన ఖమ్మం నగరంలోని గట్టయ్య సెంటర్ ప్రాంతంలో గురువారం ఉదయం చోటు చేసుకుంది.

ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.. చింతకాని మండలం నేరడకు చెందిన గోగుల భాస్కర్ తో జగ్గయ్యపేట కు చెందిన సాయి వాణి కి గత కొన్ని నెలల క్రితం వివాహం జరిగింది, వీరికి ఓ కుమార్తె(14), కుమారుడు(8) ఉన్నారు. భార్యాభర్తల మధ్య గత ఏడాదికాలంగా తీవ్ర మనస్పర్థలు ఏర్పడి ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో భర్తతో దూరంగా ఉంటున్న సాయి వాణి ఖమ్మంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సు గా పనిచేస్తుంది. భర్త భాస్కర్ మాత్రం ఏ పని లేకుండా తిరుగుతున్నాడు. అయితే గత రాత్రి తన భార్య సాయి వాణి వద్దకు వచ్చిన భాస్కర్ ఆమెతో ఘర్షణకు దిగాడు, ఈ క్రమంలో గురువారం తెల్లవారుజామున మళ్లీ ఇరువురి మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకోగా కత్తి తీసుకుని భాస్కర్ సాయి వాణిని గొంతు కోసేసాడు, భాస్కర్ ను అడ్డుకున్న 14 ఏళ్ల కూతురి పైన భాస్కర్ కర్కాశంగా దాడికి పాల్పడ్డాడు. దీంతో చుట్టుపక్కల వాళ్ళు విషయం తెలుసుకుని భాస్కర్ కు దేహశుద్ధి చేశారు. భాస్కర్ దాడిలో గాయపడిన కుమార్తెను స్థానికులు ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఖమ్మం టౌన్ ఏసిపి రమణమూర్తి, టూ టౌన్ సీఐ బాలకృష్ణ సిబ్బందితో ఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# నిబంధనలు పాటించే రైస్ మిల్లర్లకే ధాన్యం కేటాయింపు



**అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**

**ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం నవంబర్ 20, ప్రభాతవార్త:** నిబంధనలు పాటించే రైస్ మిల్లర్లకే ధాన్యం కేటాయించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆశించిన స్థాయిలో సజావుగా జరగడం లేదని తెలిపారు. జిల్లాలో ఉన్న 71 రైస్ మిల్లుల్లో ఇప్పటి వరకు 63 రైస్ మిల్లర్లు మాత్రమే బ్యాంకు గ్యారంటీ లు సమర్పించారని, మిగిలిన 8 మిల్లులకు ఎట్టి పరిస్థితులలో ధాన్యం కేటాయింపులు జరగవని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. 8 మిల్లులు గతంలో పెండింగ్ ఉన్న రైస్ డెలివరీ పూర్తి చేసి, బ్యాంక్ గ్యారంటీలు సమర్పిస్తే ఖరీఫ్ సీజన్ ధాన్యం కేటాయింపు పై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. 10 శాతం బ్యాంకు గ్యారంటీ, పెండింగ్ యాసంగి రైస్ డెలివరీ పూర్తి చేయని పక్షంలో రైస్ మిల్లులకు గోడౌన్ ట్యాగ్ చేయడం జరగదని అన్నారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం తీసుకున్న ప్రతి రైస్ మిల్లర్ తప్పనిసరిగా యాసంగి కేటాయింపు తీసుకోవాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి సీజన్ లో 2 నుంచి 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లర్లకు కేటాయించాల్సి ఉంటుందని, దీనికి అనుగుణంగా మిల్లర్లు కొల్లేటరల్ బ్యాంకు గ్యారంటీ సిద్ధం చేసుకోవాలని అన్నారు. రైస్ డెలివరీకి సంబంధించి గోదాముల సమస్య పరిష్కారం కోసం నూతన గోదాముల నిర్మాణం చేపట్టామని అన్నారు. రైస్ మిల్లులకు ఉన్న వివిధ సమస్యల సంబంధించి దరఖాస్తులు అందిస్తే ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని అన్నారు. సమావేశంలో జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు మాట్లాడుతూ.. ప్రతి సీజన్ 1,70,000 మెట్రిక్ టన్నులకు పైగా బియ్యం సరఫరా చేయాల్సి ఉంటుందని, ఇక్కడ గోదాముల ప్లేస్ సరిపోయేంత లేదని అన్నారు. గోడౌన్ సమస్య వల్ల దూర ప్రాంతాలకు బియ్యం డెలీవరి సమయంలో రవాణా ఖర్చులు అందించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, మిల్లర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# అందరు కలిసి దోచుకున్నారు

(మొదటి పేజీ తరువాయి..)

బాధపడుతున్న నాకు మనశ్శాంతిని లేకుండా చేస్తున్నారు అంటూ ఓ వ్యక్తి పెట్టిన సెల్ఫీ వీడియో సోషల్ మీడియాలో హల్చల్ చేస్తుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... కొత్తగూడెం దొడ్ల పాల ఏజెన్సీ నిర్వహిస్తున్న చౌదరి శ్రీనివాస్ సెల్ఫీ వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టారు.. అందులో తన గోడు, బాధ, తాను పడుతున్న వేదన వెళ్లబుచ్చారు. తన మాటల్లోనే... ఖిఖి ఐదు నెలల క్రితం నా దగ్గర చేరిన నువ్వు ఎలా ఉన్నావు ఇప్పుడు ఎలా మారావు బుజ్జి ఒకసారి నువ్వు చూసుకో కార్తీక్ వచ్చిన తర్వాత నీ ప్రవర్తన మారింది. రాజకీయ నాయకుడని అతని తొత్తుగా మారావు. నన్ను ఫస్ట్ నాశనం చేసింది బుజ్జి నువ్వే. ఇన్ని సంవత్సరాల నుంచి రోగంతో ఉన్నా కానీ నేను బాధపడలేదు... కానీ ఈనెల 15 రోజుల నుంచి మీరు పెట్టే టార్చర్ నేను భరించలేకపోతున్నాను. మీ లెక్క వేరే వ్యాపారానికి కట్టుబడి లేను. ఎన్నో ఏళ్లుగా ఏజెంట్ గా ఉన్న నన్ను తీసేసి దొడ్ల కంపెనీ వారు వేరొకరి పేరు మీద ఎలా ఏజెన్సీని మారుస్తారంటూ నిలదీశాడు. నరకమనుభవిస్తున్నాను. ఇంత బాధని ముగించారు. మీరందరూ నాకు ఎంత నరకం చూపించారో ఆ భగవంతుడికే తెలియాలి. బుజ్జి నిన్ను ఎంతగా నమ్మాను నన్ను నువ్వు చాలా మోసం చేశావు... నేను ఎవరిని మోసం చేయను అని నమ్మబలికి నా వ్యాపారంలో వాటాగా చేరిన కార్తీక్ ఇప్పుడు నాకు వెన్నుపోటు పొడిచేలా మారాడు. ఇది నా చివరి వీడియో అనుకోండి నన్ను ఎంతలా మోసం చేయాలో అందరూ మోసం చేశారు. నేను ఎవరిని మోసం చేయలేదు నేను అనారోగ్య కారణంగా స్థానికంగా లేను ప్రతిరోజు లెక్కలు చెప్పండి... వీడియోలు పెట్టండి అని అడిగిన మీరు ఎవరు పట్టించుకోలేదు. మనమందరం పాట్నర్షిప్ లో ఉంటే మీరు ఒక్కరే షాపు ఎలా పెట్టగలిగారు అంటూ ప్రశ్నించారు. నాకు జరిగిన దానికి ఏమైనా అయితే అన్నింటికీ బుజ్జి, కార్తీక్ లే కారణం అవుతారు. చాలా ఇబ్బందులతో ఉన్నాను.ఖిఖి దీనికి కారణం తన దగ్గర పనిచేసే బుజ్జి, రాజకీయ నాయకుడు కార్తీక్ లే కారణం అంటూ తెలిపారు. తనకు న్యాయం చేయాలనీ కోరుతున్నారు. ఈ విషయంమై సదరు కార్తీక్ ను చరవాణి ద్వారా ఖివార్త ప్రతినిధిఖి వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు... సదరు శ్రీనివాస్ తల్లిని సంప్రదించగా... పెద్దమనుషులను కలిశామని, తమకు న్యాయం చేస్తామని చెప్పారని తెలిపారు.